ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట : 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు : 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు : 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి : 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు : 99890 59755

పురుషోత్తముల దర్శనంతో పులకింత



● ముగిసిన వసంతోత్సవం

ముూడుయుగాలకు చెందిన శ్రీనివాసుడు, శ్రీరాముడు, శ్రీకృష్ణుల దర్శనంతో భక్తజనం పులకించిపోయారు. ఒకేసారి ముగ్గురు దేవతామూర్తులను దర్శించి ఆనందపరవశులయ్యారు. వసంతోత్సవంలో చివరి రోజైన శనివారం ఉదయం ఊరేగింపు, మధ్యాహ్నం స్నపన తిరుమంజనం అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను తిరుచ్చిల్లో వేంచేపు చేసి ఒకేసారి వసంతమండపం నుంచి వెలుపలకు తీసుకువచ్చారు. పౌర్ణమి కావడంతో భారీగా ఆలయ మాడవీధుల్లోని గ్యాలరీల్లో చేరిన భక్తులు ఉత్సవమూర్తులకు కర్పూర హారతులు ఇస్తూ గోవింద నామస్మరణతో దర్శించారు. వారాంతం కూడా జత కావడంతో మాడవీధులు భక్తులతో రద్దీగా కనిపించాయి.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

ఇష్టారాజ్యంగా ప్రొటోకాల్ దర్శనం

● ముగ్గురు ముక్కంటి ఆలయ ఉద్యోగులకు మెమో

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి) : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏఈవోగా పనిచేస్తున్న విద్యాసాగర్ రెడ్డి మళ్లీ అత్యుత్సాహం ప్రదర్శించారు. ఇష్టారాజ్యంగా ప్రైవేటు వ్యక్తులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రోటోకాల్ దర్శనాలు చేయించారు. సీసీ కెమెరాల ద్వారా ఈవో బాపిరెడ్డి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో ఏఈవోతో పాటు మరో ఇద్దరు ఉద్యోగులను వివరణ కోరుతూ మెమోలు జారీ చేశారు. ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి 9 నెలల క్రితం కాణిపాకం నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయానికి బదిలీపై వచ్చారు. ఆది నుంచి ఆయన వ్యవహార శైలిపై విమర్శలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. పీఆర్ఓ కార్యాలయంలో ప్రోటోకాల్ ఇన్‌చార్జి అధికారిగా రెండు వారాల క్రితం వరకు ఆయన విధులు నిర్వహించారు. వైసీపీ నేతల ద్వారా సిఫార్సులపై వచ్చే వారికి, కొందరు దళారుల ద్వారా వచ్చే ప్రైవేటు వ్యక్తులకు ఇష్టారాజ్యంగా తెల్ల కాగితాలపై సంతకాలు చేసి పాసులు జారీ చేశారు. ఓ దళారి దర్శనానికి వెళ్లి పట్టు పడడంతో నాలుగు నెలల క్రితం ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. అధికారులు మందలించినప్పటికీ ఆయన తీరు మార్చుకోలేదు. దీంతో ఈవో బాపిరెడ్డి ఆయన్ను పీఆర్వో కార్యాలయం నుంచి ఆలయంలోని కంచి గడప వద్దకు బదిలీ చేశారు. అక్కడా ఆయన టికెట్ల పరిశీలనలో అలసత్వం వహించారు. అనుకూలమైన వ్యక్తులను టికెట్లు లేకుండానే క్యూలైన్లోకి అనుమతిస్తున్నారన్న అపవాదు మూట కట్టుకున్నారు. దీంతో ఈవో బాపిరెడ్డి ఆయనపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. శుక్రవారం మధ్యాహ్నం కొందరు ప్రైవేట్ వ్యక్తులు దర్శనం కోసం రాగా విద్యాసాగర్ రెడ్డి దక్షిణ గోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూలమాలవేసి స్వాగతించారు. స్వామి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేకంగా అంతరాలయ దర్శనం చేయించారు. కీలకమైన వేద ఆశీర్వాదం కూడా నిబంధనలకు విరుద్ధంగా జరిపించారు. ఆగ్రహించిన ఈవో వివరణ కోరుతూ విద్యాసాగర్ రెడ్డి, పీఆర్వో కార్యాలయంలో పనిచేసే రికార్డ్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్, ఆశీర్వాద మండపంలో పనిచేసే విశ్వనాథ శర్మకు నోటీసులు జారీ చేశారు. వివరణ అనంతరం ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ఇంటర్ ఫలితాల్లో 8వ స్థానం



వెన్నెల (978), బేబి (963), పాకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల

లక్ష్మీప్రసాద్ (981), హేమని (978), ప్రియదర్శిని (977) సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల

తిరుపతి(విద్య), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో జిల్లా 8వ స్థానంలో నిలవగా.. ప్రథమ సంవత్సర ఫలితాల్లో 9వ స్థానం దక్కించుకుంది. మొత్తం 31,479 మంది జనరల్, ఒకేషనల్ విద్యార్థులు ప్రథమ సంవత్సర పరీక్షలు రాయగా 22,403 మంది పాసై 71 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరంలో 28,463 మందికిగాను 24,581 మంది పాసై 86 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జనరల్ విభాగంలో 30,353 మందికిగాను 21,633 మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 27,453 మందికిగాను 23,651 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగం ప్రథమంలో 1,126 మంది పరీక్షలు రాయగా 770 మంది ఉత్తీర్ణులయ్యారు. 68 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ ద్వితీయలో 930 మందికిగాను 751 మంది ఉత్తీర్ణులయ్యారు. 81 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

గతంకంటే మెరుగు

గత ఏడాది 70 శాతం ఉత్తీర్ణత సాధించగా ఈ ఏడాది 71 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతంలోకన్నా ఒక్క శాతం ఉత్తీర్ణత పెరిగింది. అలాగే గత ఏడాది ద్వితీయ ఇంటర్‌లో 81 శాతం మంది పాసవ్వగా ఈ ఏడాది 86 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ లెక్కన గతంకన్నా 5 శాతం ఉత్తీర్ణత పెరిగింది.

మేనేజ్‌మెంట్ల వారీగా ఫలితాలు

● ఏపీఆర్జేసీ కళాశాల నుంచి ప్రథమ ఇంటర్ జనరల్ విభాగంలో 99 మంది విద్యార్థులకుగాను 93 మంది పాసై 94 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయలో 93 మందికిగాను 91 మంది పాసయ్యారు. 98 శాతం ఉత్తీర్ణత సాధించారు.

● ఎయిడెడ్ కళాశాల నుంచి 331 మంది పరీక్షలు రాయగా 40 శాతం ఉత్తీర్ణతతో 133 మంది పాసయ్యారు. ద్వితీయలో 290 మందికిగాను 179 మంది పాసై 62 శాతం ఉత్తీర్ణత పొందారు.

● 10 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించి 629 మందికిగాను 559 మంది విద్యార్థులు 89 శాతంతో ఉత్తీర్ణులయ్యారు. ఇక ద్వితీయలో 556 మందికిగాను 534 మంది 96 శాతంతో ఉత్తీర్ణులయ్యారు.

● 3 ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించి ప్రథమలో 246 విద్యార్థులకుగాను 89 శాతంతో 218 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయలో 232 మందిగాను 95 శాతంతో 220 మంది ఉత్తీర్ణులయ్యారు.

● రెండు బీసీ రెసిడెన్షియల్ కళాశాలలకు సంబంధించి ప్రథమలో 258 మందికిగాను 99 శాతం ఉత్తీర్ణతతో 257 మంది పాసయ్యారు. ద్వితీయలో 236 మందికిగాను 100 శాతంతో అందరూ ఉత్తీర్ణులయ్యారు.

● నాలుగు కస్తూర్బా గాంధీ కళాశాలలకు సంబంధించి ప్రథమలో 134 మందికిగాను 74 శాతంతో 99 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయలో 110 మందికిగాను 85 శాతంతో 94 ఉత్తీర్ణులయ్యారు.

● ఐదు ఆదర్శ పాఠశాలలకు సంబంధించి ప్రథమలో 339 మందికిగాను 70 శాతం ఉత్తీర్ణతతో 238 మంది పాసయ్యారు. ద్వితీయలో 246 మందికిగాను 85 శాతం ఉత్తీర్ణతతో 209 మంది పాసయ్యారు.

● 109 ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించి ప్రథమలో 25,840 మందికిగాను 73 శాతం ఉత్తీర్ణతతో 18,947 మంది పాసయ్యారు. ద్వితీయలో 23,789 మందికిగాను 87 శాతం ఉత్తీర్ణతతో 20,777 మంది పాసయ్యారు.

మే 24 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ



ఆర్ఐఓ జీవీ ప్రభాకర్‌రెడ్డి

సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోదగినవారు ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకు, రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 13 నుంచి 22వ తేదీ వరకు ఫీజు చెల్లించాలని ఆర్ఐఓ జీవీ ప్రభాకర్‌రెడ్డి చెప్పారు. మే 12 నుంచి 20వ తేదీ వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయి.

ప్రథమంలో తడబడి... ద్వితీయంలో పరుగెడి

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాలలు ఆశించినంతగా ఉత్తీర్ణత సాధించలేకపోయాయి. ఐతే ప్రథమ సంవత్సర ఫలితాలు ఉసూరుమనిపించినా ద్వితీయ సంవత్సర ఫలితాలు కాస్తంత ఊరట కలిగించాయి. జిల్లాలోని 21 ప్రభుత్వ కళాశాలల నుంచి ప్రథమంలో 1,706 మందికిగాను 47 శాతం ఉత్తీర్ణతతో 800 మంది పాసయ్యారు. మరో 906 మంది ఫెయిల్ అయ్యారు. ద్వితీయలో 1,476 మందికిగాను 70 శాతం ఉత్తీర్ణతతో 1,028 మంది పాస్ కాగా 448 మంది ఫెయిల్ అయ్యారు. ఇక హైస్కూల్ ప్లస్‌లు కూడా ప్రథమంలో 37 శాతం, ద్వితీయంలో 67 శాతం ఉత్తీర్ణత పొందాయి. ప్రథమంలో 771 మందికిగాను 289 మంది పాసయ్యారు. 482 మంది ఫెయిల్ అయ్యారు. ద్వితీయంలో 425 మందికిగాను 283 పాసవ్వగా 142 మంది ఫెయిల్ అయ్యారు.

రేపు పీజీఆర్ఎస్ రద్దు

తిరుపతి కలెక్టరేట్ ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రతి సోమవారమూ కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ఈ నెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా రద్దు చేసినట్లు కలెక్టర్ వెంకటేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ కార్యాలయంలోనూ పీజీఆర్ఎస్ రద్దు చేసినట్లు ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు.



జమిలీ ఎన్నికలతో ఎన్నో ప్రయోజనాలు

● 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' సదస్సులో వెంకయ్య నాయుడు



బీజేపీ నాయకులతో కలిసి సదస్సుకు వస్తున్న వెంకయ్య నాయుడు

తిరుపతి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జమిలీ ఎన్నికలతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయడు అన్నారు. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ప్రాముఖ్యత, సవాళ్లు, ప్రభావం వంటి అంశాలపై శనివారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకయ్య నాయుడు జమిలి ఎన్నికల గురించి ప్రసంగించారు. ఈ విధానం ద్వారా సమయం మిగులుతుందని, ఖర్చు తగ్గుతుందని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారి సంఖ్య పెరుగుతుందని తెలిపారు. దొంగ ఓట్లకు అవకాశం తగ్గుతుందని పేర్కొన్నారు. అందరూ మద్దతు తెలిపితే 2029 లేదా 2034లోనే జమిలి ఎన్నికలు వచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల వల్ల రాజకీయ వ్యవస్థకే కాకుండా ప్రజాసంక్షేమానికి విఘాతం కలుగుతోందన్నారు. అనంతరం విద్యార్థినులతో వెంకయ్యనాయుడు ఫొటోలు దిగారు. ఎస్వీయూ మాజీ వీసీ ప్రొఫెసర్ మురళి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎస్వీయూ మాజీ వీసీ ప్రభాకరరావు, జేఎన్టీయూ అచార్య రంగనాథ్, సీనియర్ న్యాయవాది దొరైరాజ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టీటీడీ పాలక మండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, కార్యక్రమ నిర్వాహకుడు సూర్యనారాయణ రాజు, గీతాదేవి, మోహన్ రాజు, కృష్ణమూర్తి, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఈతకు వెళ్లి ఉపాధ్యాయుడి మృతి



నందకుమార్ (ఫైల్‌ఫొటో)

ఎర్రావారిపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఈతకు వెళ్లిన ఓ ఉపాధ్యాయుడు మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి.బోడే వాండ్లపల్లె పంచాయతీ సారగుంటపల్లెకు చెందిన నందకుమార్ (42) అన్నమయ్య జిల్లా కేవీ పల్లె మండలం మారేళ్ల పడమటపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.పీలేరులో ఉంటున్నారు. ఒంటిపూట బడుల నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం ఆయన తన కుమార్తె దీపికతో కలిసి పీలేరు-రాయచోటి రోడ్డులోని పించా ఏరులో ఈతకు వెళ్లారు. నీటిలో దూకినప్పుడు తలకు బలంగా రాయి తగిలింది. చాలాసేపటి వరకూ తండ్రి పైకి రాకపోవడంతో కుమార్తె ఇంటికొచ్చి తల్లి స్వర్ణకు చెప్పింది వెంటనే ఆమె ఏటి వద్దకు వెళ్లి చూసింది.భర్త నీటిలో విగతజీవిగా ఉండటం గుర్తించింది. కన్నీరుమున్నీరైంది. మృతదేహాన్ని సారగుంటపల్లెకు తరలించారు. తక్కువ లోతు నీటిలోనే చనిపోవడాన్ని బట్టి తలకు రాయి తగిలిందని భావిస్తున్నారు. నందకుమార్ మృతికి ఎమ్మెల్యే పులివర్తి నాని సంతాపాన్ని తెలియజేశారు. ఈయన ఎస్టీయూ మండల కార్యదర్శిగా కూడా పనిచేసేవారు.



కనులపండువగా సీతారాముల కల్యాణోత్సవం



చంద్రగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): స్థానిక కోదండరామస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం కల్యాణోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు నిత్యకట్ల కైంకర్యాలు నిర్వహించాక సీతారామలక్ష్మణ సమేత హనుమంతు ఉత్సవర్లను విశేషంగా అలంకరించారు. ప్రత్యేక మండపంలో శాస్త్రోక్తంగా కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తి గరుడ వాహనంపై స్వామివారు ఊరేగుతూ భక్తులను దర్శనమిచ్చారు. రాత్రి మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, కంకణ బట్టర్ శ్రీనివాస బట్టర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునిహరిబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుచ్చిపై సూర్యనారాయణస్వామి అభయం



తిరుచానూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తిరుచానూరులో కొలువైన సూర్యనారాయణస్వామికి శనివారం వేడుకగా తిరువీధి ఉత్సవం జరిగింది. స్వామివారి జన్మనక్షత్రం హస్త పురస్కరించుకొని ఆలయంలో విశేష పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. నేత్రపర్వంగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం బంగారు తిరుచ్చిపై తిరుమాడ వీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. సూపరింటెండెంట్ రమేష్, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, చలపతి, సుబాస్కర్ నాయుడు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ మోడల్ కళాశాలలో 98 శాతం ఉత్తీర్ణత



ఉత్తీర్ణత సాధించిన మోడల్ కళాశాల విద్యార్థులతో అధ్యాపక బృందం

ఎర్రావారిపాలెం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ మోడల్ కాలేజీ 98 శాతం, కేజీబీవీ కాలేజీ 95 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు శ్రీదేవి,పరిమల ఈమేరకు తెలిపారు. మోడల్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్‌లో కుందన 930,గోవర్ధన 928, బైపీసీలో యతీష్‌రెడ్డి 890, ప్రవళ్లిక 846, సీఈసీలో రాజేశ్వరి 942, మకిత 928 మార్కులతో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందారు. కేజీబీవీలో మౌనిక, భువనేశ్వరిలు 938 మార్కులు పొందారు. బైపీసీలో రెడ్డి ప్రసన్న 421, సువర్ణ 419, ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో పరీక్షకు హాజరైన 29 మందిలో 27 మంది ఉత్తీర్ణులయ్యారు.

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 83 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగరాణి తెలిపారు. 58 మంది విద్యార్థులకు గాను 48 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. జూనియర్ ఇంటర్‌లో 51 మందికి 29 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. సీనియర్ బైపీసీలో ఝాన్సీరాణి 882, ఎంపీసీలో సమీరా బాను 867, రెడ్డిస్వాతి 865 మార్కులు సాధించారన్నారు. జూనియర్ బైపీసీలో యామినీ ప్రియ 382, సీఈసీలో మానస 382, ఎంపీసీలో భవ్య 363 మార్కులు సాధించారని వివరించారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు

పాకాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాల్లో సత్తాచాటారు. ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో జె.వెన్నెల 978, బైపీసీలో బేబి 963, సీఈసీలో ఎ.నవ్య 892 మార్కులు సాధించారు. బిఅండ్ఆర్ఎం గ్రూప్‌లో కె.పురందేశ్వరి 884, సీఎస్ఈలో జాహ్నవి 963, హెచ్ఈసీలో వి.భవ్య 767 మార్కులు సాధించారు. ద్వితీయ ఇంటర్‌లో 94 మందికి గాను 77 మంది 83 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ కె.బేబీశ్వరరెడ్డి, అధ్యాపకులు అభినందించారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ద్వితీయ ఎంపీసీలో గోవిందు, హరీష్, కార్తీక్ 926 మార్కులు సాధించారు.

రైల్వే ట్రాక్ పనులతో రాకపోకలకు ఇబ్బందులు

● ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయని అధికారులు



రైల్వేగేటు సమీపాన అధ్వాన రహదారిలో వాహనాలు

చంద్రగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నరసింగాపురం రైల్వే గేటు వద్ద ట్రాక్ పనులతో ఆమార్గంలో వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే అధికారులు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోజులుగా రైల్వే ట్రాక్ పనులు చేపడుతున్నారు. తిరుపతి, పీలేరు, మదనపల్లె వైపు వెళ్ళే బస్సులు, వాహనాలు. ఎ.రంగంపేట, ఐతేపల్లె, చంద్రగిరిల మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయి. ఐతేపల్లె రహదారి సింగిల్ రోడ్డు రావడంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోంది. ఫ్లైఓవర్ నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నా, కొన్ని వాహనాలు అండర్ బ్రిడ్జిలో రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే ఈమార్గంలో వంద మీటర్ల దూరం గుంతలమయంగా ఉంది. కనీసం గ్రావెల్ కూడా పోయలేదు. రైల్వే అధికారులు స్పందించి ప్రత్యామ్నయం రోడ్డు ఏర్పాటు చేయాలని, గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

రిమ్స్‌లో ముగిసిన ఉద్యోగ నైపుణ్య శిక్షణ



బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశ్‌రెడ్డి

తిరుపతి రూరల్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): బైరాగి పట్టెడలోని రాయలసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్(రిమ్స్) కళాశాలలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ(కంప్యూటర్స్ సైన్స్) విద్యార్థులకు ఆరురోజులపాటు నిర్వహించిన ఎంప్లాయిబులిటీ స్కిల్స్ శిక్షణ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. వివిధ అంశాలలో ప్రతిభచాటిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఛైర్మన్ వై.కొండారెడ్డి, డైరెక్టర్లు వై.ఆనందరెడ్డి, వై.విజయ్‌రెడ్డి, హెడ్లు డాక్టర్ పి.నిరంజన్‌రెడ్డి, పి.మధుర పాల్గొన్నారు.

సంజయ్ గాంధీ కాలనీలో రోడ్డు ఆక్రమణ



తిరుపతి (జీవకోన), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తిరుపతి నగర పరిధిలోని సంజయ్ గాంధీ కాలనీలో రోడ్డు సమస్య ఏర్పడింది. నడి రోడ్డులో మట్టి, రాళ్ల వ్యర్థాలు పోయడంతో స్థానికులు శనివారం అధికారులకు ఫిర్యాదు చేశారు. 20 అడుగుల రోడ్డును కొందరు ఆక్రమించి ఈస్థలం తమదేనంటూ రోడ్డును మూసివేశారు. దీంతో సమస్య తీవ్రతరమైంది. స్థానికులంతా టౌన్ ప్లానింగ్ అధికారులకు, ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వైభవంగా గరుడోత్సవం



చంద్రగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం రాత్రి గరుడోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి నిత్యకట్ల కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తిని పట్టు పీతాంబురాలు, బంగారు ఆభరణాలతో విశేషంగా అలంకరించి గరుడ వాహనంపై మాడ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రమేష్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో జస్టిస్ సుజోయ్‌పాల్



తిరుచానూరు, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): పద్మావతి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ శనివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయం వద్ద సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వేదపండితులు ఆశీర్వాదం అందించి తీర్థప్రసాదాలను అందించారు.

శ్రీవారి సేవలో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ఎస్ సుందర్ శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో జస్టిస్ సుందర్‌కు ఆలయ అధికారులు లడ్డూప్రసాదాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి

తిరుపతి(నేరవిభాగం) ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతిచెందిన ఘైనమిది. రూరల్ సీఐ చిన్న గోవిందు కథనం మేరకు మోహన్‌బాబు యూనివర్శిటీలో డిల్లీకుమార్ అనే విద్యార్థి బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం రూరల్ మండలం కాలూరు క్రాస్ నుంచి శ్రీనివాస మంగాపురం వైపు స్కూటీలో వెళుతున్నాడు. అదే సమయంలో శ్రీనివాస మంగాపురం నుంచి కాక్రాస్ రోడ్డులో రాంగ్ రూట్‌లో వస్తున్న ద్విచక్రవాహనం స్కూటీనీ బలంగా ఢీకొంది. దీంతో తలకు తీవ్ర గాయాలై విద్యార్థి కింద పడిపోయాడు. వెంటనే రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ షేక్షావలీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సత్యసాయినగర్‌లో భారీ చోరీ



ఇంటిలో వస్తువులను పరిశీలిస్తున్న పోలీసులు

తిరుపతి(నేరవిభాగం) ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ మండలం సత్యసాయినగర్‌లో గురువారం అర్ధరాత్రి దొంగలు పడ్డారు. రూరల్ సీఐ చిన్న గోవిందు కథనం మేరకు సాయినగర్ పంచాయతీ పరిధిలోని సత్యసాయి నగర్‌లో బత్తల సుబ్రహ్మణ్యం కుటుంబం 9 నెలలుగా ఉంటోంది. వారు ఈనెల 6న తమిళనాడులోని వేలంజేరి వెళ్ళారు. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి లోనికి చొరబడ్డారు. 96 గ్రాముల బంగారు, 200 గ్రాముల వెండి వస్తువులు, రూ.20వేల నగదు అపహరించుకుని వెళ్ళారు. శుక్రవారం ఉదయం ధనుంజయ నాయుడు అనే వ్యక్తి తమ పొరుగు ఇంటి తలుపులు తెరిచి ఉండటం గమనించారు. వెంటనే సుబ్రహ్మణ్యానికి ఫోన్ చేశారు. వారు బయలుదేరి ఇంటికి వచ్చారు. ఇంట్లో వస్తువులన్నీ చిందర వందరగా పడిఉన్నాయి. చెక్క బీరువాలోని నగలు, నగదు, వెండి వస్తువులు కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ధనంజయలు నాయుడికి వెంకయ్య నివాళులు



తిరుపతి, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షుడు గాలి ధనంజయలు నాయుడుకు శనివారం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు నివాళులర్పించారు. బైరాగిపట్టెడలోని ఎంకే కాలనీలో ఆయన నివాసానికి వెళ్లారు. అక్కడ ధనంజయనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని వెంకయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమారుడు గాలి భరత్‌కుమార్, కుమార్తె గాలి పుష్పలతలు ఉన్నారు.

పల్లెల్లో వడివడిగా అభివృద్ధి పనులు



తిరుచానూరులో బోరు డ్రిల్లింగ్

తిరుపతిరూరల్, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. పల్లె పండుగ కింద చేపట్టిన సీసీరోడ్ల పనులు దాదాపుగా పూర్తయ్యాయి. కొన్నిచోట్ల యూడీఎస్ నిర్మాణం, రోడ్డు కమ్ బ్రిడ్జి వంటి పనులను చేపట్టారు. నీటి ఇబ్బందులను అధిగమించేందుకు బోర్లు ఏర్పాటు చేస్తున్నారు. పేరూరు, ఉప్పరపల్లెల్లో శ్మశానవాటిక సమస్యను పరిష్కరించారు. గాంధీపురం శ్మశానవాటికను పైలట్ ప్రాజెక్ట్‌గా అభివృద్ధి చేస్తున్నారు. పనులపై ఎమ్మెల్యే నాని ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

పల్లెదారులకు కొత్తరూపు

తొలివిడతగా 24 సచివాలయాల పరిధిలో రూ.3.50 కోట్లతో 38పనులకు శ్రీకారం చుట్టారు. 37పనులు పూర్తయ్యాయి. 11 కిలో మీటర్లకిపైగా రహదారులు కొత్తరూపును సంతరించుకున్నాయి. రూ.1.43కోట్లతో అసంపూర్తి అంగన్వాడీ, గ్రంథాలయం, ప్రహరీ, డ్రైనేజీ కాలువలు, సీసీరోడ్లు, యూడీఎస్ నిర్మాణం, బోర్ల డ్రిల్లింగ్ వంటి పనులు చేపడతున్నారు. పేరూరు జీవోస్ కాలనీలో రూ.30లక్షలతో యూడీఎస్ నిర్మాణం చేపట్టారు. తిరుమలనగర్ డ్రైవర్స్‌కాలనీలో రూ.20లక్షలతో రోడ్డు కమ్ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దుర్గసముద్రం, బ్రాహ్మణపట్టు, సాయినగర్, గొల్లపల్లె, రణధీరపురం పంచాయతీల్లో మహిళలకు టైలరింగ్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 120మంది శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ పూర్తయ్యాక ఉచితంగా కుట్టుమిషన్లు అందించనున్నారు. ఇందుకోసం 600మందిని ఎంపిక చేశారు. వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేలా రూ.20.16 లక్షలతో 63 నీటి తొట్టెలను నిర్మిస్తున్నారు. 271 ఇంకుడు గుంతల తవ్వకానికి రూ.16.26 లక్షల మంజూరయ్యాయి. ఇప్పటికే 200 గుంతలను తవ్వారు. రూ.38.44 లక్షలతో 62 ఫామ్‌పాండ్స్ పనులు చేపట్టారు.



తుమ్మలగుంట చెంచువారికాలనీలో సీసీరోడ్డు



పేరూరులో శ్మశానవాటికకు ప్రహరీ ఏర్పాటు

తిరుమల పాదరక్షల ఘటనలో ఏడుగురి సస్పెన్షన్

● మరికొందరి సస్పెన్షన్‌కు సిఫార్సు

తిరుమల, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): వైకుంఠం క్యూకాంప్లెక్స్ ద్వారా శనివారం ఇద్దరు భక్తులు డిస్పోజబుల్ పాదరక్షలతో దర్శనానికి ప్రవేశించిన ఘటనపై టీటీడీ చర్యలు చేపట్టింది. విధులు నిర్వర్తించడంలో విఫలమైన సిబ్బందిని సస్పెండ్ చేసింది. ఈవో శ్యామలరావు ఆదేశాల మేరకు ఫుట్‌పాత్, డౌన్ స్కానింగ్ పాయింట్ వద్ద విధులు నిర్వహిస్తున్న టీటీడీ సిబ్బంది, సెక్యూరిటీ గార్డులను సస్పెండ్ చేశారు. నిర్లక్ష్యం వహించిన ఎస్పీఎఫ్ సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఎస్పీఎఫ్ డీజీకి ప్రతిపాదన పంపారు. సస్పెండ్ అయిన వారిలో చక్రపాణి, వాసు అనే టీటీడీ సీనియర్ అసిస్టెంట్లతో పాటు బాలకృష్ణ, వసుమతి, రాజేష్‌కుమార్, వెంకటేష్, బాబు ఉన్నారు. సస్పెన్షన్‌కు ప్రతిపాదించిన ఎస్పీఎఫ్ సిబ్బందిలో రమణయ్య, నీలబాబు, ప్రసన్న, సత్యానారాయణ, పోలీ నాయుడు, శ్రీకాంత్ ఉన్నారు.

భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి,తదితరులు

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నగరంలోని డీబీఆర్‌రోడ్డులో ఎగ్జిబిషన్ మైదానంలో భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ప్రదర్శనను శనివారం రాత్రి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. వివిధ రకాలు చేపలు, జలకన్యల విన్యాసాలు, వివిధ స్టాల్స్‌ను పరిశీలించిన నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా జలకన్యుడు, జలకన్యల విన్యాసాలు అలరిస్తోందన్నారు. అతిపెద్ద జెయింట్ వీల్, కప్ అండ్ సాసర్, బ్రేక్ డ్యాన్స్, జంబోజెట్, డ్రాగన్ ట్రైన్, మినీట్రైన్, కొలంబస్, సెలంబో, హెలికాప్టర్ మేర్రిగ్రైండ్ వంటి 30కి పైగా అబ్బురపరిచే ఎమ్యూజ్‌మెంట్ రైడ్స్ అలరించనున్నాయి. వందకు పైగా స్టాల్స్, యువతను ఆకట్టుకునే జైపూర్ బ్యాంగిల్స్, హైదరాబాదు డ్రసెస్, ఇమిటేషన్ జ్యువెలర్స్, మట్టిగాజులు, కోల్‌కతా టాయ్స్, సింగపూర్ హ్యాండిక్రాఫ్ట్, తిరుపూర్‌కాటన్ డ్రసెస్ కొలువుదీరాయి. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, ఊకా విజయ్‌కుమార్, రాజారెడ్డి, అనిత పాల్గొన్నారు.

ముగిసిన కోదండరామస్వామి తెప్పోత్సవాలు



తిరుపతి(టీటీడీ), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రామచంద్ర పుష్కరిణిలో మూడు రోజుల పాటు సాగిన కోదండ రామ స్వామి వారి తెప్పోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఉదయం సీతా లక్ష్మణ సమేత శ్రీరామ చంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు సీతారామ లక్ష్మణుల ఉత్సవమూర్తును రామచంద్ర పుష్కరిణికి ఊరేగింపుగా వేంచేపు చేశారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు విద్యుత్‌దీపాలతో సర్వాంగసుందరంగా అలంకరించిన తెప్పపై సీతాలక్ష్మణ సమేత కోదండరామ స్వామి తొమ్మిది చుట్లు తిరుగుతూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, సూపరింటెండెంట్ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

డిగ్రీలో తెలుగు కొనసాగించాలి

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గత రెండు సంవత్సరాలుగా డిగ్రీలో తెలుగును రెండు సెమిస్టర్లకు పరిమితం చేశారని, నాలుగు సెమిస్టర్లు తప్పనిసరి చేయడానికి సహకరించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును ఉమ్మడి చిత్తూరు జిల్లా డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు కోరారు. తిరుపతిలో శనివారం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులరెడ్డి, ఈశ్వర్‌బాబు, వెంకటరమణయ్య, నరసింహులు, చిన్నపాపమ్మ, చంద్రబాబు పాల్గొన్నారు.

నరసింహ యాదవ్‌కు సన్మానం

తిరుపతి (జీవకోన), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): యాదవ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన నరసింహయాదవ్‌ను టీడీపీ పార్లమెంటు అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రజక సాధికార సమితి కార్యదర్శి శంకర్, ఉదయ్, వాణి, జయంతి తదితరులు ఉన్నారు.

నేడు ఆల్కహాలిక్స్ అనానిమస్ గ్రూపు వార్షికోత్సవం

తిరుపతి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఆల్కహాలిక్స్ అనానిమస్ గ్రూప్ 13వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం అన్నారావు సర్కిల్‌లోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో మద్యానికి బానిసైన వారికి ఉచిత కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గోవిందరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీ ఎన్విరాన్‌మెంట్ ప్రొఫెసర్ దామోదరం, మోహన్‌లు హాజరవుతారన్నారు.

ఆటో బోల్తా : మహిళ మృతి

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆటో బోల్తా పడటంతో మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం మేరకు .. కేవీపురం మండలం తిమ్మాభూపాలపురానికి చెందిన పుల్లారెడ్డి, భార్య మునెమ్మ(55), కుమారుడు భక్తవత్సలరెడ్డి ఉల్లిపాయల వ్యాపారం చేస్తారు. శనివారం వరదయ్యపాళెం వారాంతపు సంతకు ఆటోలో ఉల్లిపాయలు తీసుకెళుతుండగా పదవమైలు దగ్గర ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఆటోలో ఉన్న మునెమ్మ కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. పుల్లారెడ్డికి, భక్తవత్సలరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి.

వైసీపీ అనుబంధ విభాగాల కమిటీల నియామకం

తిరుపతి రూరల్, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): వైసీపీ అనుబంధ విభాగాల రాష్ట్ర కమిటీకి పలువురిని నియమించినట్లు ఆ పార్టీ నాయకులు ప్రకటనలో తెలిపారు. విద్యార్థి విభాగ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా బి.ఓబుల్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా ఎ.యుగంధర్, సెక్రటరీగా కె.నరేష్, జాయింట్ సెక్రటరీగా కళ్యాణ్‌భరత్, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ జనరల్ సెక్రటరీలుగా ఎ.ఉపేంద్రరెడ్డి, పి.రాధాక్రిష్ణరెడ్డి, సెక్రటరీగా బి.అనిల్‌కుమార్‌రెడ్డి, ఇంటలెక్చువల్ ఫోరమ్ సెక్రటరీగా అవిలాల లోకనాథరెడ్డి, క్రిస్టియన్ మైనారిటీ సెల్ సెక్రటరీగా డాక్టర్ సీసర్ బండారు, జాయింట్ సెక్రటరీగా సి.సురేంద్రకుమార్‌ని నియమించినట్లు ప్రకటించారు.

వైభవంగా వీర హనుమాన్ విజయయాత్ర



తిరుపతి (టీటీడీ), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరవీధులు జైశ్రీరామ్, జై హనుమాన్ నామస్మరణతో మార్మోగాయి. విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయయాత్ర పేరుతో నగరంలో శనివారం సాయంత్రం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎంర్‌పల్లి కూడలి వద్ద హనుమాన్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం బాలాజీకాలనీ, గాంధీరోడ్డు, నాలుగుకాళ్ల మండపం, వీవీ మహల్ రోడ్డు, కేటీ రోడ్డు, అన్నారావు కూడలి మీదుగా కపిలతీర్థం వరకు ర్యాలీ సాగింది.

తిరుమలలో భద్రతా వైఫల్యం

● భూమన కరుణాకరరెడ్డి



తిరుపతి (జీవకోన), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తిరుమలలో భద్రతా వైఫల్యం స్పష్టంగా కనబడుతోందని టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. శనివారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాదరక్షలు వేసుకొని మహాద్వారం వరకు ముగ్గురు భక్తులు వెళ్లడం చూస్తుంటే తిరుమలలో భద్రత డొల్లతనం మరోసారి బయట పడిందన్నారు. గోశాలలో ఆవులు చనిపోయాయని తాము చెబుతుంటే తనపై ఎదురు దాడి చేస్తూ విమర్శలు చేస్తున్నారన్నారు. భద్రత వైఫల్యానికి కారణమైన అధికారులను బదిలీ చేయాలన్నారు. పాలకమండలి రాజీనామా చేయాలని కోరారు. ఈ సమావేశంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, వైసీపీ నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

టీటీడీ ప్రతిష్ఠ దెబ్బతీసే కుట్రలు

● వెంకన్నపై వైసీపీ తప్పుడు ప్రచారాలు
● భూమనపై టీడీపీ నేతల ధ్వజం



మాట్లాడుతున్న టీడీపీ నేతలు

తిరుపతి, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగేలా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి దుష్ప్రచారాలు చేస్తున్నారని తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు నరసింహయాదవ్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ, మీడియా కో-ఆర్డినేటర్ శ్రీధర్‌వర్మ పేర్కొన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ మార్ఫింగ్ ఫొటోలతో టీటీడీ గోశాలలో గోవుల మృతిచెందాయని, ఆలయం వద్ద భక్తులు చెప్పులు వేసుకున్నారని రెండు రోజులుగా ప్రచారాలకు తెరలేపారన్నారు. గోశాలలో వంద ఆవులు చనిపోయాయని చేసిన ఆరోపణ పూర్తిగా అవాస్తమన్నారు. కమీషన్లకు ఆశపడి శ్రీవారి ధనాన్ని దుర్వినియోగం చేసిందెవరని ప్రశ్నించారు. శ్రీవారు భక్తులు అన్నీ గమనిస్తున్నారని, గతంలో చేసిన తప్పులకు ప్రతిపక్షహోదా కూడా దక్కలేదనే విషయాన్ని గ్రహించాలన్నారు. వెంకటేశ్వరస్వామితో రాజకీయాలు చేయాలనుకుంటే తగినశాస్తి తప్పదని హెచ్చరించారు. కరుణాకరరెడ్డి, ఆయన కుమారుడు అభినయ్‌లు భక్తులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహేష్ యాదవ్, కొట్టే హేమంత్ రాయల్, సుబ్బు యాదవ్, వెంకటేష్ పాల్గొన్నారు.

భక్త కనకదాసు విగ్రహ స్థాపనకు భూమిపూజ

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): భక్త కనకదాసు విగ్రహ స్థాపనకు స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని పూర్ణకుంభం కూడలిలో శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమిపూజ చేశారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ సాధన కమిటీ సభ్యులు, కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు, తిరుపతి తిరుమల కురుబ సంఘం అధ్యక్షులు మంగిరి రెడ్డెప్ప, నాయకులు గుండ్లూరు శ్రీనివాసులు, రెడ్డికుమార్‌గౌడ్, విశ్రాంత డీఎస్పీ పోతప్ప, డీవీ.రమణ, రఘురామ్, వెంటప్ప, శ్యామంతుల రమణ, శంకరయ్య, హరినాథ్, నాగసుబ్బయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తే రోడ్డుపై తిరగలేవ్ - ఎమ్మెల్యే


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను విమర్శిస్తే రోడ్డుపై తిరగలేవని మాజీ ఎమ్మెల్యే కరుణాకరరెడ్డిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎస్వీ గోశాలలో నూరు ఆవులు మృతి చెందాయని కరుణాకరరెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. గత మూడునెలల్లో వివిధ అనారోగ్య కారణాలతో 40ఆవులు మాత్రమే చనిపోయాయని స్పష్టం చేశారు. ఎక్కడో మృతి చెందిన ఆవుల ఫొటోలను మార్ఫింగ్ చేసి గోశాలలో చనిపోయాయని ప్రచారం చేయడం సిగ్గుచేయటన్నారు. అసత్య ప్రచారం చేసిన ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మతాన్ని దాచిపెట్టి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్‌గా వ్యవహరించిన కరుణాకరరెడ్డికి హిందూమతం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. టీటీడీలో ప్రక్షాళన చేపట్టామని, భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు అందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు రాజారెడ్డి, మహేష్‌యాదవ్, బాబ్జీ, రాజేష్‌ఆచారి, సానె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రజాదర్బార్‌కు 49వినతులు

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు నగర ప్రజల నుంచి 49వినతులు వచ్చాయి. వీటిలో మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించి 15, రెవెన్యూకు ఒకటి, టీటీడీకి 9, పోలీసుశాఖకు 2, విద్యుత్‌శాఖకు 4, సీఎంఆర్ఎఫ్‌కు 3వినతులు సమర్పించారు. అవుట్ సోర్సింగ్ జాబ్‌లు, కళాశాలల ఫీజుల తగ్గింపు, నామినేటెడ్ పోస్టులకు సంబంధించినవి ఉన్నాయి. ప్రజలు నుంచి వచ్చిన వినతులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆయా విభాగాలకు చేరవేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, విద్యుత్‌శాఖ ఏఈ రజనీ, సచివాలయ ఉద్యోగులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి డివిజన్‌లో జనసేన కార్యాలయం

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని ప్రతి డివిజన్‌లో జనసేన కార్యలయం ఏర్పాటుచేస్తామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన 18వ డివిజన్ జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగరాధ్యక్షుడు రాజారెడ్డి, 18వ డివిజన్ అధ్యక్షుడు ఉదయ్ ముదిరాజ్, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అయ్యంగార్ బాలసుబ్రహ్మణ్యం, ఎస్‌కే. బాబు, జానకిరామిరెడ్డి, లోకేశ్ పాల్గొన్నారు.

ఉల్లిపట్టెడలో ఘనంగా శ్రీరామనవమి ఉత్సవాలు


చేతికర్రలు అందిస్తున్న రాస్ డైరెక్టర్ నాగరాజు

తిరుపతి (ఆటోనగర్) ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుపతి ఎంఆర్ పల్లి సమీపంలోని ఉల్లిపట్టెడలో వున్న శ్రీరామాలయంలో శనివారం రాష్ట్రీయ సేవా సమితి(రాస్) ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో రాస్ పొదుపు సంఘాల మహిళలు పూజలు చేశారు. రాస్ డైరెక్టర్ వి.నాగరాజు, ఏఎస్ఐ రోహిణి తదితరులు పేద వృద్ధులకు దుప్పట్లు, చేతికర్రలు పంపిణీ చేశారు. భర్తలు కోల్పోయిన నలుగురు సభ్యులకు బీమా కంపెనీ నుంచి వచ్చిన రూ1.20 లక్షలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కవిత, వాణి, కరుణాకర్, లావణ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో 'కార్పొరేట్' హవా


విద్యార్థులతో శ్రీచైతన్య ఏజీఎం బీవీ ప్రసాద్, డీన్లు - నారాయణ విద్యార్థులు

తిరుపతి(విద్య), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో తిరుపతిలోని పలు ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించి హవా కొనసాగించారు.

● చైతన్య విద్యార్థుల ప్రభంజనం

శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని ఏజీఎం బీవీ ప్రసాద్ పేర్కొన్నారు. సీనియర్ ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో గణేష్‌రెడ్డి, సాత్విక, ప్రణవి, హారిక 990 మార్కులు, ప్రశాంత్‌రెడ్డి, దివ్యశ్రీ, స్పందన, నవీన్ 989 మార్కులతో టాపర్లుగా నిలిచారు. 215 మంది 980కి పైగా మార్కులు సాధించగా 1120 మంది 950కి పైగా, 2618 మంది 900కు పైగా మార్కులు పొందారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో తన్మయి 466 మార్కులతో టాపర్‌గా నిలిచింది. దివ్య శరణ్య, జాహ్నవి, హంసలేఖ, రుషివేంద్ర, యశ్వంత్‌కుమార్, దివ్యశ్రీ, నాగరిషిక 465 మార్కులు పొందారు. 416 మంది 450కి పైగా, 2416 మంది 400కు పైగా మార్కులు సాధించారు. బైపీసీలో అభిజ్ఞానరెడ్డి, హర్షిత, జోషిత 434 మార్కులతో టాపర్లుగా నిలిచారు. 48 మంది 420కి పైగా, 31 మంది 400కు పైగా మార్కులు పొందారు. విద్యార్థులను డీన్లు కేఎల్‌జీ ప్రసాద్, రామమోహన్‌రావు, శ్రీనివాసరాజు, బాస్కర్, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

నారాయణ విద్యార్థుల విజయకేతనం

నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగురవేశారని డీజీఎం కొండలరావు పేర్కొన్నారు. జూనియర్ ఎంపీసీలో మహిత్, జతిన్, భరద్వాజ్, విజ్ఞారెడ్డి, ఆచారి సిద్దు జవహర్, నివేదిత, మనోజ్‌కుమార్ 466 మారులు, బైపీసీలో అక్షయ 436 మార్కులు, సీనియర్ ఇంటర్లో షణ్ముఖప్రియ 991 మార్కులు సాధించారు. జూనియర్‌లో ఆరుగురు 466, 39 మంది 465కు పైగా, 379 మంది 460కి పైగా, 938 మంది 450కి పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. బైపీసీలో ఐదుగురు 435, 29 మంది 431కి పైగా, 74 మంది 420కి పైగా మార్కులు పొందారు. ఇక సీనియర్ ఇంటర్‌లో 8 మంది 990 మార్కులు, 251 మంది 980కు పైగా, 572 మంది 970కి పైగా, 1199 మంది 950కి పైగా మార్కులు పొందారు. వీరిని డీన్లు, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

ఎమరాల్డ్స్ విజయ ప్రభంజనం

ఎల్‌బీసీ రోడ్డులోని ఎమరాల్డ్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించి విజయ ప్రభంజనం సృష్టించారని డైరెక్టర్లు గిరిధర్, విశ్వనాథ్ పేర్కొన్నారు. ద్వితీయ ఎంఈసీలో మురళీధరన్ 973, నిరంజన్‌రెడ్డి, బాలాజీ 972, వాసు 971, సీఈసీలో సంజయ్ ఆచారి 949, గణేష్ 948, పూర్ణేష్ 942, ఎంపీసీలో కిరణ్ కుమార్ 971, త్రిశాంత్ 968, పూర్ణేష్ 962, ప్రథమ ఎంఈసీలో పూజిత 489, దేవేష్‌రాయల్ 486, కావ్య 485, సీఈసీలో తస్లీమ్ 476, తనుశ్రీ 475, సుదేవి 472, ఎపీసీలో మహ్మద్ 448, పవన్‌సాయి 424 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. వీరిని అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ మునిరత్నం, అధ్యాపకులు అభినందించారు.


ఎమరాల్డ్స్ విద్యార్థులు

వెంకయ్య నాయుడుకి సన్మానం

తిరుపతి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): తిరుపతి పర్యటనకు వచ్చిన భారత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును శనివారం తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ శాలువాతో సత్కరించి శ్రీవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, 35వ డివిజన్ నాయకులు ఎస్వీఎం శ్రీధర్, జగన్, రవితేజ నాయుడు, మణి నాయుడు, సురేష్, శంకర్ ఉన్నారు.

దామాషా పద్ధతిన ఎన్నికలు జరపండి

తిరుపతి, ఏప్రిల్12 (ఆంధ్రజ్యోతి): ఒకే దేశం- ఒకే ఎన్నిక కాకుండా ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం దామాషా పద్ధతిన ఎన్నికలు జరపాలని సీపీఎం, సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ ఒక ప్రాంతంలో ఎన్నికలు జరపడానికే నానాతంటాలు పడుతున్న పరిస్థితులు చూస్తున్నామన్నారు. అలాంటిది దేశవ్యాప్తంగా అంటే ఈవీఎంలు, భద్రత, బందోబస్తు తదితర సమస్యలు ఏర్పడుతాయన్నారు. పైగా ఒకే ఎన్నిక నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. బీజేపీ ఆధిపత్యం కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. ఈ సమావేశంలో కందారపు మురళి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

తిరుపతి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): ఈ నెల 14వ తేదీ సోమవారం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్న జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పిలుపునిచ్చారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ చెంగల్‌రాయలు, భూపాల్, గోవింద్, ధనుంజయులు, కె.మురళి, టి.గంగాధరం, రామకృష్ణ, దుర్గాన్ని జయరాం, తాళ్లపాక దాము, పవన్‌కుమార్, బిట్టు, అత్తూర్ సుబ్రహ్మణ్యం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భాగ్యశాలి గరిమెళ్ల

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు


నివాళులర్పిస్తున్న వెంకయ్యనాయుడు తదితరులు

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తన జీవితాన్ని సంకీర్తనలుగా మలచుకున్న భాగ్య శాలి గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ అని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో శనివారం సాయంత్రం విశ్వవిద్యాలయం, అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో సంకీర్తన మహతి పేరుతో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు నివాళి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన గరిమెళ్ల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ గరిమెళ్ల ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు వినడంతో తన రోజు ప్రారంభమవుతుందన్నారు. తిరుపతికి వస్తే తనకు ఇద్దరు గుర్తుకు వస్తారని సమాజ సేవలో జీవితాన్ని ధన్యం చేసుకున్న రాస్ మునిరత్నంనాయుడు, మరొకరు అన్నమయ్య సంకీర్తనలు స్వరపరచిన ప్రజల్లోఆధ్యాత్మిక భావనను పెంపొందించి శ్రీవారి సేవలో జీవితాన్ని సుసంపూర్ణం చేసుకున్న గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ అని వివరించారు. కుల వివక్ష లేకుండా అందరిలో భగవంతుడిని చూడడమే నిజమైన భక్తి అన్నారు. కుల, మత, భాష పేరుతో జనాలను చీల్చే ప్రయత్నాలు కొందరు చేస్తున్నారనని ఇది రాకీయాల్లో ఎక్కువగా ఉందన్నారు. ఈ ఆలోచన మారాలని ఆకాంక్షించారు. గరిమెళ్ల గాత్రం తిరిగి ఆయన కుమారుడు అనిల్‌కుమార్‌లో చూశానని ఆయన సేవలను టీటీడీ వినియోగించుకోవాలని ఆకాంక్షించారు. అంతకుముందు అన్నమయ్య వరప్రసాద్ అరవై ఏళ్ల నాదోపాసన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, మాజీ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం, టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, ఆకెళ్ల విభీషణశర్మ, గరిమెళ్ల కుమారుడు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంగళం ట్రెండ్స్ బాలికల ప్రతిభ


బి.హర్షిత - ఎన్.జనని - కె.ఎం.మైథిలి - దివ్య

తిరుపతి అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నగర శివారు ప్రాంతమైన మంగళం ట్రెండ్స్ హైస్కూల్ ప్లస్ విద్యార్థినిలు విశేష ప్రతిభ కనబరిచారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో ఓవరాల్‌గా 68శాతం ఉత్తీర్ణత సాధించారు. ●ఎంపీసీ విభాగం మొదటి సంవత్సరంలో ఎన్.జనని(రణధీరపురం) 470గాను 424మార్కులతో మొదటిస్థానంలో నిలిచింది. అలాగే 420మార్కులకు పైగా మరో ఐదుగురు సాధించారు. ● బైపీసీలో మొదటి సంవత్సరంలో కె.ఎం.మైథిలి(మంగళంక్వార్టర్స్)440గాను 388మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ● ద్వితీయసంవత్సరంలో ఎంపీసీలో బి.హర్షిత 1000గాను 865 మార్కులు సాధించి కాలేజీకి టాపర్‌గా నిలిచింది. ● ద్వితీయసంవత్సరం బైపీసీలో బి.దివ్య 1000గాను 740మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది. ● 10 మంది బాలికలు జువాలజీ, ఫిజిక్స్, గణితంలో 100 శాతం మార్కులు నమోదు చేశారు.

సంస్కృతంలోని జ్ఞానం నేటి జీవన విధానానికి మార్గదర్శకం

తిరుపతి(కల్చరల్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సంస్కృత భాషలో ఎన్నో గ్రంథాలు ఉన్నాయని, అందులోని జ్ఞానం నేటి మన జీవన విధానానికి మార్గదర్శకమని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. సంస్కృత విశ్వవిద్యాలయంలోని చిత్రావాస కార్యాలయం (హాస్టల్ భవనం)ను శనివారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం భవనాన్ని పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన సంస్కృత, సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య జీఎస్ఆర్ కృష్ణప్రసాద్, రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, అకడమిక్ డీన్ రజినీకాంత్ శుక్ల, చీఫ్ వార్డెన్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు చేస్తే శ్రీవారి ఆగ్రహానికి గురికాక తప్పదు

తిరుపతి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): టీటీడీ గోశాలలో వందల సంఖ్యలో మరణాలు సంభవించాయని అతస్య ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమన కరుణకారరెడ్డి శ్రీవారికి ఆగ్రహానికి గురికాక తప్పదని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎక్కడో చనిపోయిన గోవుల ఫొటోలతో తప్పుడుచేయడం తగదన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విజయబావుటా


విద్యార్థులతో ఎన్ఆర్ఐ డైరెక్టర్ భాస్కర్‌రావు, సీఈఓ తదితరులు - విశ్వసాయి విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు - అశ్వమేథ విద్యార్థులతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

తిరుపతి(విద్య), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): సీకాం జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి విజయ బావుటా ఎగురవేశారని ఛైర్మన్ డాక్టర్ టి. సురేంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో జాహ్నవి 487, లక్ష్మి 478, సౌమ్య 461, ఇందులేఖ 459, కనిష్క 459, వెంకటశశాంక్ 444, హేమచరణ్ 420, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నేహ 949, వర్ష 942, వైష్ణవి 936, విజయకుమార్ 933, సుహానా సిమ్రాన్ 932, దినేష్ 929, సుప్రజ 925 మార్కులతో సత్తా చాటారు. విద్యార్థులను డైరెక్టర్ ప్రణీత్ స్వరూప్, అధ్యక్షురాలు జయలక్ష్మి, ప్రిన్సిపల్ జోతీశ్వరబాబు నాయుడు, కళందర్ అభినందించారు.


సీకాం విద్యార్థులు


ఎస్‌డీహెచ్చార్ విద్యార్థులు

ఎస్‌డీహెచ్‌ఆర్ విద్యార్థుల విజయపరంపర

న్యూ బాలాజీ కాలనీలోని ఎస్‌డీహెచ్‌ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయ పరంపర కొనసాగించారని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ద్వితీయ ఎంపీసీలో యువశ్రీ 960, బైపీసీలో హర్షిత 950 మార్కులు పొందారు. 900కు పైగా 35 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో ప్రణతి 446, సీఈసీలో హర్షిత 450 మార్కులు పొందగా 400కు పైగా 30 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఛైర్మన్ డీవీఎస్ చక్రవర్తి రెడ్డి అభినందించారు.

ఎన్ఆర్ఐ విద్యార్థుల విజయ దుందుభి

ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి విజయ దుందుభి మోగించారని సీఈఓ ప్రసాదరావు పేర్కొన్నారు. జూనియర్ ఎంపీసీలో నందిని 465, సోఫియా, కీర్తన, లిఖిత 464, బైపీసీలో అపర్ణ 435, ఎస్. అపర్ణ, ఎం. ప్రణీత 431 మార్కులతో సత్తా చాటారు. విద్యార్థులను ఛైర్మన్ ఆలపాటి రవీంద్ర, సెక్రటరీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ కల్లూరి భాస్కర్‌రావు అభినందించారు.

విశ్వసాయి విద్యార్థుల విజయ ఢంకా

విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి విజయ ఢంకా మోగించారని ప్రిన్సిపల్ జితేంద్ర కుమార్ పేర్కొన్నారు. సీనియర్ బైపీసీలో మహ్మద్ ఉమామమా 974, సంజన 968, చేతన 967, లక్ష్మి 962 మార్కులు పొందగా 18 మంది విద్యార్థులు 900లకు పైగా మార్కులు సాధించారు. ఎంపీసీలో గ్రీష్మరెడ్డి 988, హర్షవర్ధన్ 984, నవీన 981, షాలిని 979, గోవర్ధన్‌రెడ్డి, ఫసీయుద్దీన్ 975 మార్కులు సాధించారు. 42 మంది 950కి పైగా, 91 మంది 900లకు పైగా మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీసీలో లిఖిత, హర్షసాయి 465, జీవిత 462, గోపీకృష్ణ, షాహిర్, చందన 461, పార్థసారథి, సుమయ్య 460 మార్కులు పొందగా 22 మంది 450కి పైగా 113 మంది 400లకు పైగా మార్కులు పొందారు. బైపీసీలో ప్రణతి 434, ఊహ 432, జోత్న్న 423, మేధశ్రీ 421 మార్కులు పొందగా 8 మంది 400లకు పైగా మార్కులు సాధించారు. వీరిని డైరెక్టర్లు అభినందించారు.

మెరిసిన అశ్వమేథ విద్యార్థులు

స్థానిక ఎంఆర్ పల్లిలోని అశ్వమేథ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటారని డైరెక్టర్లు అబ్దుల్ ఇష్రత్, టీఎం గోవర్ధన్ తెలిపారు. ప్రథమ బైపీసీలో దీపిక 434, వర్ష, భార్గవి 433, భవ్యశ్రీ, డిల్లీరాణి 432, ధాన్యశ్రీ 431, వైష్ణవి, లిఖిత, పూజిత 430, ఎంపీసీలో గ్రీష్మ 464, గ్రేష్మ, ఉషశ్రీ, హసిని 463, భానుప్రకాష్ 462, నాగకౌశిక 460, ద్వితీయ బైపీసీలో వినిత 986, వైష్ణవి 983, జీన 981, సారిక 980 మార్కులు పొందగా ద్వితీయ ఎంపీసీలో మోక్షిత 988, వైష్ణవి 986, నిఖిల్ 985, మోహిత్‌రెడ్డి, వెంకటరెడ్డి 984, నిషితారెడ్డి 983, ఉషశ్రీ 980 మార్కులు పొందారు. ప్రిన్సిపాల్స్ సుమతి, రామయ్య, అధ్యాపకులు అభినందించారు.

కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ విజేతలకు అభినందనలు


విజేతలను అభినందిస్తున్న ఎస్ఈ పి.సురేంద్ర నాయుడు

తిరుపతి (ఆటోనగర్) ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇటీవల విజయవాడలో మూడు రోజుల పాటు జరిగిన విద్యుత్ ఇంటర్ సర్కిల్ కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ పోటీల్లో ట్రోఫీలు గెలిచిన క్రీడాకారులను శనివారం తిరుపతి విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో ఎస్ఈ పి.సురేంద్రనాయుడు అభినందించారు. తిరుపతి సర్కిల్ నుంచి టగ్ ఆఫ్ వార్ పోటీలో ప్రథమ స్థానం, కబడ్డీలో ద్వితీయ స్థానం సాధించి ట్రోఫీలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రటరీ వి.లీలారామ్, కోశాధికారి కె.వాసుదేవాచారి, మేనేజర్లు టి.జయరామ్, పురుషోత్తం పాల్గొన్నారు.

తిరుపతి రైల్వే స్టేషన్ తనిఖీ

తిరుపతి(సెంట్రల్) ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): తిరుపతి రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న నిర్మాణ పనులను రైల్వే బోర్డు భూములు, మౌలిక వసతుల కల్పన విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ్‌త్యాగి శనివారం తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో నిర్మాణాల విభాగం డిప్యూటీ సీఈ ఉపేంద్రకుమార్, ఏడీఈఎన్ ప్రభాకర్, ఎస్ఎస్ఈ మాధవరావు, కాంట్రాక్టర్ల పర్యవేక్షకులు నిర్మల్‌కుమార్ పాల్గొన్నారు.

రంగా విగ్రహం ఏర్పాటు చేయండి

తిరుపతి(ఆటోనగర్) ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వంగవీటి రంగ విగ్రహన్ని తిరుపతిలో ఏర్పాటు చేయాలని రాధా-రంగా మిత్రమండలి అధ్యక్షుడు ఆర్కాట్ క్రిష్ణప్రసాద్ ఎమ్మెల్యే ఆరణి శ్రీని వాసు లును కోరారు. శనివారం తిరుపతి ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! సింగ్ వంశస్తులు కొన్ని వందల సంవత్సరములుగా చంద్రగిరి మండలము శ్రీనివాస మంగాపురము, మిట్టపాళెం లెక్కదాఖల లోగల శ్రీ కనక దుర్గమ్మ ఆలయము నిర్మించి, సదరు కనక దుర్గమ్మ తల్లికి పూజలు మరియు ఉత్సవములు నిర్వహించుచు.

ఇంకా కొన్ని మంచి కార్యక్రమములు నిర్వహించుటకు 1984 సంవత్సరములో కమిటీని రిజిస్టరు చేసి అమ్మవారి గుడి ముందు రేకులు కప్పి భక్తులకు నీడ కల్పించి, అమ్మవారికి ప్రసాదాలు తయారికి పోటును కట్టించి అమ్మవారికి కైంకర్యములు చేస్తున్నారు.

ప్రస్తుతం పై కనిపించిన కమిటీని మా కక్షిదారుని ట్రస్టు (శ్రీ కనక దుర్గాంబ దేవస్థానం ట్రస్టు) నందు కలుపుకొని ఇంక కొన్ని అభివృద్ధి పనులు చేయుటకు నిర్ణయించుకొనగా దురదృష్టవశాత్తు, అమ్మవారి గుడి వెనుకవున్న రావిచెట్టు కొమ్మపడిపోగా, అమ్మవారి గుడి దక్షిణమున గల ప్రహరి గోడ కొంత మేరకు మాత్రమే దెబ్బతినింది.

ఆ కొద్ది భాగము దెబ్బతిన్నందున కొందరు దుండగులు బాగావున్న ఉత్తరపు గోడ, పడమర గోడ మరియు దక్షిణపు గోడలను తొలగించి. అమ్మవారి ఆలయమునకు మరియు అమ్మవారి చరాస్తులకు రక్షణ లేక చేయడమేకాక సదరు తొలగించిన గోడల నిమిత్తము పెద్ద దాతల నుండి భారీగా చందాలు వసూళ్ళు చేసుకొనుచున్నారని తెలియవచ్చినది.

సదరు వసూళ్ళకు ఆలయ ట్రస్టు బాధ్యత వహించదు. సదరు ఆలయ ట్రస్టు వద్ద తగిన నిధులు వున్నది. సదరు దుండగులు గుడి ఆలయ పడమర మరియు ఉత్తరపు తట్టు అమ్మవారి ఆలయము వైపు కొంత జాగాను ఆక్రమించి క్రొత్త ప్రహరికి గుంతలు చేయుటకు ప్రయత్నించుచున్నారు.

కావున మా కక్షిదారు కోరడమేమనగా శ్రీ కనక దుర్గమ్మ ఆలయమునకు ఎవరు చందాలు ఇవ్వనక్కరలేదు మరియు గుడి రక్షణకు, అభివృద్ధికి సహకరించవలసినది. అట్లు కాదని గుడి నిర్వహణలోను, అమ్మవారి పూజా కార్యక్రమములో మరియు గుడి అభివృద్ధిలో ఎవరైన అటంకములు చేసిన మరియు అక్రమణ చేసిన యెడల అట్టివారిపై మా కక్షిదారు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొందురు.

అల్లావరమ్ మధుమూర్తి, న్యాయవాది
తిరుపతి. సెల్: 9347579680

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, PUCHHAKAYALA SEETHA (OLD NAME) W/O PASUPULETI DHANAKUMAR, R/o D.No: 8-208/A, 3rd Line, Srinagar Colony, Gandhipuram, Tirupati-517502, A.P., I Changed my Name to PASUPULETI VENKATA SEETHA MAHALAKSHMI.Henceforth, as I will be Known PASUPULETI VENKATA SEETHA MAHALAKSHMI (NEW NAME).
AJT - 1141

కావలెను
మీరు 10th క్లాస్ పాస్ అయి ఉన్నారా ! అయితే LIC భీమా సఖీ (జీతం + కమీషన్) కొరకు సంప్రదించండి. AKCS రెడ్డి, LIC of India, Tirupati. Cell : 90599 19948.
AJT - 1140

PLOTS FOR SLAE
6 లక్షలకే తిరుపతి IIT, IISER విద్యా సంస్థల ప్రక్కన ఫైనల్ అప్రూవ్డ్‌తో ప్లాట్లు డైరెక్ట్ ఓనర్ స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 95027 74175 / 79959 92114.
AJT - 1135

స్థలం అమ్మకము
⇝ Tirupati Near Vadamalapet Toll Gate off NH 205, 2.5 Acrs high rise land, Suitable for School, College any Commercial activites : Contact : 9445253860.
AJG-210708

PLOT FOR SLAE
తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్ దగ్గర, సాయివిష్ణు-2, వెంకటరెడ్డి కాలనీలో 33x55=50 అంॱలు, 40 అడుగుల రోడ్డు, పడమర ముఖం, తుడా అప్రూవల్ కలిగిన ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: 99083 24579
AJT - 1142

REAL ESTATES
స్మార్ట్ సిటీ తిరుపతి ప్రతి ఏరియాలో ఓపెన్ ప్లాట్స్ పేరూరు- తుమ్మలగుంట బైపాస్ కమర్షియల్ ప్లాట్స్, ఇల్లులు, విల్లాస్, అపార్ట్‌మెంట్స్, ల్యాండ్స్ తీసి ఇవ్వబడును మరియు అమ్మించబడును. సంప్ర 79974 61827
AJT -1144

ఎర్త్ అండ్ మూవర్స్
పాత భవనాలను, బిల్డింగ్‌లను కొట్టి సైట్ క్లియర్ చేసి సెల్లార్ గుంతలు, పిల్లర్ గుంతలు ఎత్తి ఇవ్వబడును. మరియు సిమెంట్ రోడ్డు బ్రేకింగ్ చేయబడును. సంప్ర. : 86109 26629, 91216 62024
AJT - 200795

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిజిస్ట్రర్డ్ పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 227139

ప్లాటు కొనబడును
నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డు, కనుపర్తిపాడు, కాకుటూరు, బుజబుజ నెల్లూరు, మైపాడు రోడ్డు ఏరియాలోని ప్లాటు కొనబడును. సం.ప్ర. 93464 48054, 79812 46665
AJR-205744

అద్దెకు ఇల్లు కావలెను
తిరుపతి నగరంలో (Air ByPass Road) పరిసర ప్రాంతాల్లో అన్ని వసతులతో గల అపార్ట్‌మెంట్ నందు 2BHK Flat Rent కు కావలెను. With Car Parking. Contact Ph.No. 76748 21457
AJT - 200866

వధువు కావలెను
తిరుపతి, వయసు 42, ప్రైవేటు ఉద్యోగం, రెండు సొంత ఇండ్లు ఉన్నవి. మొదటి పెళ్లి, కుల పట్టింపు లేదు. మొదటి, రెండో పెళ్లి వధువు పిల్లలు లేని వధువు పర్వాలేదు. వరుడికి వధువు కావలెను. సంప్ర 88863 35559
AJT - 200798

NEUROLOGIST
డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 200853

తోట అమ్మకమునకు కలదు
తిరుపతి జిల్లా ఓజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 94401 83778
AJN-228328

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతర త్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

తిరువణ్ణామలై బస్సుల్లో రద్దీ




పౌర్ణమి సందర్భంగా తమిళనాడు తిరువణ్ణామలై గిరిప్రదక్షిణకు వెళ్లే ప్రయాణికులతో సీబీఎస్‌లో శనివారం రద్దీ ఏర్పడింది. వరుసగా మూడు సెలవులు రావడంతో ప్రయాణికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీట్లకోసం బస్సుల వెంబడి పరుగులు తీయడం కనిపించింది. కాగా, తిరుమలలో తుంబురతీర్థం, తిరువణ్ణామలై గిరి ప్రదక్షిణకు ప్రత్యేక బస్సులు కేటాయించడంతో ఇతర ప్లాట్‌ఫామ్స్‌లో బస్సుల కొరత ఏర్పడింది. దీంతో గంటల తరబడి నిరీక్షణ తప్పలేదు. ఎండ తీవ్రతకు అవస్థలు పడాల్సి వచ్చింది.

- తిరుపతి(ఆర్టీసీ), ఆంధ్రజ్యోతి

తిరువణ్ణామలై బస్సులో సీట్ల కోసం ఎగబడుతున్న ప్రయాణికులు

'ఛాంపియన్' 50 శాతం షూటింగ్ పూర్తి


● హీరో రోషన్



తాను నటిస్తున్న 'ఛాంపియన్' చిత్రం షూటింగ్ 50 శాతం పూర్తయిందని హీరో రోషన్ తెలిపారు. తిరుమల శ్రీవారిని శనివారం ఉదయం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. హనుమాన్ జయంతి రోజున శ్రీవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నటుడు శ్రీకాంత్ కుమారుడు కూడా అయిన రోషన్‌ను చూసేందుకు సినీ అభిమానులు ఉత్సాహం చూపారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

సర్వదర్శనానికి 14 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 14 గంటల సమయం పడుతోంది. శనివారం సాయంత్రం 5 గంటల వరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లోని అన్ని కంపార్టుమెంట్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయి క్యూలైన్ ఆళ్వార్ ట్యాంక్ వరకు వ్యాపించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

గురువారం హుండీ ఆదాయం : రూ.3.01 కోట్లు

శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు : 70,462

తలనీలాలు సమర్పించినవారు : 25,393

క్రికెట్ కేరాఫ్... వెంకటగిరి


వెంకటగిరి, ఆంధ్రజ్యోతి



వెంకటగిరిలో క్రికెట్ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటోంది. 135ఏళ్ల క్రితమే ఉనికి చాటుకున్న క్రికెట్ మళ్లీ ఆ దిశగా పరుగులు తీస్తోంది. కాసింత ప్రోత్సాహమిస్తే రంజీక్రీడలకు సైతం ఆతిథ్యమిచ్చేందుకు ఇక్కడి క్రీడా మైదానం సిద్ధమవుతోంది. నాడు రాజాల చొరవతో జాతీయ స్థాయి క్రీడాకారులు ఆడిన ఈనేల మళ్లీ క్రికెట్ వినోదాన్ని పంచేందుకు వేదికవుతుండడం నిస్సందేహం. క్రికెట్‌కూ వెంకటగిరికీ ఉన్న అనుబంధాన్ని ఒకసారి పరిశీలిస్తే..

గతమెంతో ఘనం ...

క్రికెట్ ఊసే ఎరుగని రోజుల్లో వెంకటగిరిలో ఆ ఆట ఆడే వారంటే విస్మయం కలుగుతుంది. అప్పట్లో ఇంగ్లాండ్‌లో ప్రభువుల క్రీడగా గుర్తింపు పొందిన ఈఆటను ఇక్కడి ప్రాంతానికి పరిచయం చేశారు వెంకటగిరి రాజాలు. 1890లో 28వ తరం రాజు గోపాలకృష్ణ యాచేంద్ర(బొమ్మదొర) స్థానిక నగరి ప్రాంగణంలోని ఇసుకలో క్రికెట్ ఆడేవారు. తర్వాత తరాలు ఈఒరవడి కొనసాగించాయి. ఆ స్ఫూర్తితో 1940లో స్థానికులు వెంకటగిరి క్రికెట్ క్లబ్(వీసీసీ)ను ఏర్పాటుచేశారు. ఈ జట్టుకు జగన్నాథ ప్రసాద్ కెప్టెన్‌గా సారథ్యం వహించారు. ఆంధ్రా జట్టుకు కొన్నాళ్లు కెప్టెన్‌గా వ్యవహరించిన వీవీవీఆర్కే యాచేంద్ర తమ సంస్థానం పేరుతో మరో క్రికెట్ క్లబ్‌ను స్థాపించారు. 1944లో రంజీ క్రీడాకారులున్న విజయనగరం జట్టుతో వెంకటగిరి జట్టు తలపడింది. ఏజీ రాంసింగ్‌తో పాటు ప్రముఖ క్రీడాకారులు కె.ఎస్.కన్నన్, సి.ఎస్.నాయుడు, ఆంధ్రా మాజీ కెప్టెన్ కె.చంద్రశేఖర్‌రావు వంటి తలపండిన క్రీడాకారులు వెంకటగిరి ఆటగాళ్లకు కోచ్‌లుగా వ్యవహరించారు. 1947లో ఇంగ్లాండ్ క్రీడాకారుడు లెస్ వెన్సిలిన్ కూడా వచ్చి శిక్షణ ఇచ్చారు. ఆయన దగ్గర శిక్షణ పొందిన వారిలో వీవీవీఆర్కే యాచేంద్ర, వీజీకే యాచేంద్ర, రాజగోపాల యాచేంద్రలు ఆంధ్రాజట్టుకు సారథ్యం వహించారు. కాలక్రమంలోక్రికెట్ కోసం రాజాల ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్ ఏర్పాటైంది. 1953 ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఆవిర్భావం వెనుక వెంకటగిరి రాజాలు కీలక భూమిక పోషించారు. ఇక్కడి మైదానంలో 1950-1951 మధ్య ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో సిటి మఫ్‌సిల్ స్టేట్ సెలక్షన్ మ్యాచ్‌లు, 1954లో క్రికెట్ బోర్డు సెక్రటరీస్ మ్యాచ్‌లు, 1954-56 మధ్య ఇంటర్ జోనల్ మ్యాచ్‌లు జరిగాయి.





జింఖానా గ్రౌండ్‌లో మ్యాచ్ (ఫైల్ ఫొటో)

అప్పటినుంచి 1982 వరకూ జిల్లా,రాష్ట్ర స్థాయితోపాటు రంజీపోటీలు కూడా జరిగాయి. 1981లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ మైదానంలో టర్ఫ్‌ను ఏర్పాటు చేశారు. అప్పట్లో మునిస్వామి, ఆర్. జగదీష్, వి.జి.కె.యాచేంద్ర, జి.ఏ. ప్రతాప్‌కుమార్, టి. శ్రీధర్, వి.సత్యప్రసాద్ యాచేంద్రలతో పాటు మరికొందరు రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా రాణించారు. తర్వాత జింఖానా గ్రౌండ్, అందులోని భవనాన్ని బయటవ్యక్తులు కొనుగోలు చేశారు. కొనుగోలుదారులు తమ అవసరాలకు అనుగుణంగా మైదానాన్ని మార్చి,భవనాన్ని కూల్చి వేయడంతో ఇక్కడ క్రికెట్ ఉనికి కోల్పోయింది. వేదిక లేక క్రికెట్ బోసిపోయింది.

క్రికెట్‌కు పూర్వ వైభవం

1996లో వీవీవీ ఆర్కే యాచేంద్ర క్రికెట్‌కు మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేయాలని సంకల్పించారు. ఆయన కృషి ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్పోర్ట్స్ అథారిటీ నిధులతో ఏర్పేడు-వెంకటగిరి రోడ్డు మార్గంలో పదెకరాల విస్తీర్ణంలో తారకరామా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటైంది. కుమార్‌రాజా వీజీకే యాచేంద్రకు క్రికెట్‌పై ఉన్న మక్కువ, రాజాలకు ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్‌లో పట్టు ప్రభావంతో ఈ గ్రౌండులో రెండు టర్ఫ్‌పిచ్‌లను ఏర్పాటయ్యాయి. ఏసీసీ నిర్వాహకులు ఈ క్రీడా ప్రాంగణంలో మెరుగైన సదుపాయాలను కల్పించడంతో సహకరించారు. దీంతో అంతర్జాతీయ ప్రమాణాల్లో ఇక్కడ క్రీడా ప్రాంగణం రూపుదిద్దుకొంది. సౌత్ జోన్ రాష్ట్ర ఎంపికలతో పాటు 800పైగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇక్కడ శిక్షణ పొందిన పలువురు క్రీడాకారులు అండర్-14, అండర్-16, అండర్-22కి ఎంపికై రాష్ట్ర జట్టులో ప్రతిభను కనబరిచారు. ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చేందుకు ఏసీసీ ధనుంజయ్‌ను కోచ్‌గా నియమించింది. ఇక్కడ రోజూ 30మంది క్రీడాకారులు శిక్షణ పొందుతున్నారు. మరో పక్క రంజీ స్థాయి మ్యాచ్ ఆడేలా గ్రౌండును తీర్చిదిద్దుతున్నారు. ఇటీవల కుమార్‌రాజా వి.జి.కె. యాచేంద్ర వద్ద శిక్షణ పొందిన ప్రజిత్, రాజేశ్వరరెడ్డి, దినేష్, సుబ్రమణ్యంలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి,రంజీమ్యాచ్‌ల నిర్వహణకు ఇక్కడి మైదానం అనువుగా ఉంటుందని క్రికెట్ నిపుణులు చెబుతున్నారు. కొంచెం శ్రద్ధ పెడితే గ్రౌండ్‌ను మరింత అభివృద్ధి చేయవచ్చునంటున్నారు. .


- 1890లోనే ఉనికి చాటుకున్న క్రికెట్
- నాటి రోజుల్లోనే రంజీ ప్లేయర్ల రాణింపు
- పూర్వ వైభవం దిశగా మళ్లీ అడుగులు



తారకరామా మైదానంలో క్రికెట్ ఆడుతున్న యువకులు

ఆరు దశాబ్దాల క్రితమే రాజగోపాల్ సారథ్యం

వెంకటగిరి సంస్థాన రాజ కుటుంబానికి సమీప బంధువు వెలుగోటి రాజగోపాల్ యాచేంద్ర(94) కన్నుమూశారనే వార్త ఇక్కడి క్రికెట్ అభిమానులను విషాదంలో ముంచింది. రాజగోపాల్ ఆంధ్ర తరఫున కెప్టెన్‌గా 15 ఫస్ట్ క్లాస్ మ్యాచులు ఆడారు. 1956-1957లో ట్రావెన్ కోర్-కొచ్చి జట్టుతో గుంటూరులో జరిగిన మ్యాచ్‌లో రంజీ క్రీడాకారుడిగా రంగ ప్రవేశం చేశారు. 1964- 1965లో హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో జట్టు కెప్టెన్‌గా వ్యవహరించారు. 1965-1967లో చెన్నై వెళ్ళి సినీ నిర్మాణ రంగంలో ప్రవేశించారు. ఇదాలోకం, జేబుదొంగ, మల్లెపువ్వు సినిమాలకు నిర్మాణసారథ్యం వహించారు. 1999-2000లో నెల్లూరు తిరిగి వచ్చారు. ఈక్రమంలో అనారోగ్యంతో గురువారం తుదిశ్వాస విడిచారు.



రాజగోపాల్ యాచేంద్ర

తిరుమల మరుగుదొడ్డిలో విషపూరిత పాములు



తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):తిరుమలలోని ఓ మరుగుదొడ్డిలో శనివారం విషపూరితమైన పాములు పట్టుబడ్డాయి. శ్రీవారి పాదాల వద్దనున్న మరుగుదొడ్డి పైభాగంలోని రేకుల్లో పాములు ఉండటాన్ని భక్తులు గుర్తించారు. సమీపంలోని భద్రతాసిబ్బంది సహకారంతో పాములు పట్టే టీటీడీ కాంట్రాక్ట్ ఉద్యోగి భాస్కర నాయుడికి సమాచారం ఇవ్వడంతో ఆయన అక్కడికి చేరుకుని చాకచక్యంగా పట్టుకున్నాడు. పట్టుబడిన పాములు పచ్చకట్ల పాములని, ఇవి చాలా ప్రమాదకరమైనవని ఆయన తెలిపారు.

సామాన్యుడిలా నెప్రూ తలనీలాల సమర్పణ



తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెప్రూ సామాన్య భక్తులతో కలిసి తలనీలాలు సమర్పించారు. శనివారం ఉదయం తిరుమలలోని యాత్రికుల వసతి సముదాయం-1కి వెళ్లిన ఆయన భక్తులతో పాటే తలనీలాలు సమర్పించారు. అనంతరం కల్యాణకట్టలో భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలందించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం శ్రీవారిని దర్శించుకున్నారు.

వేసవి నుంచి ఉపశమనం
తిరుమల మాడవీధుల్లో తెరతో పైకప్పు ఏర్పాటు



మాడవీధుల్లో ఏర్పాటు చేస్తున్న పైకప్పు

తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుమలకు వచ్చే భక్తులకు వేసవి వేడి నుంచి ఉపశమనం కల్పించేలా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. సాధారణంగా శ్రీవారి ఆలయ మాడవీధుల్లో పాదరక్షలతో తిరగడం నిషేధం. ఈ క్రమంలో చాలా మంది భక్తులు కాళ్లకు చెప్పులు లేకుండానే నడుస్తుంటారు. కూలింగ్ పెయింట్ వేసినప్పటికీ ఎండలు పెరిగిన క్రమంలో నడవలేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఆగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో టీటీడీ మాడవీధుల గ్యాలరీలు కలిసేలా ఆకుపచ్చటి తెరలతో తాత్కాలిక పైకప్పును ఏర్పాటు చేసింది. దీంతో భక్తులకు కాస్త ఉపశమనం లభిస్తోంది.

తిరుమల ఘాట్‌లో అదుపుతప్పిన టెంపో

● ఆరుగురికి స్వల్పగాయాలు



తిరుమల, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): తిరుమల మొదటిఘాట్ రోడ్డులో శనివారం ఓ వాహనం అదుపుతప్పి క్రాష్ బ్యారియర్‌ను ఢీకొంది. చెన్నైకు చెందిన భక్తబృందం శ్రీవారిని దర్శించుకుని శనివారం సాయంత్రం తమ టెంపోలో తిరుగు ప్రయాణమాయ్యారు. మొదటి మలుపు వద్ద వాహనం అదుపుతప్పి క్రాష్ బ్యారియర్‌ను ఢీకొంది. దీంతో ఆరుగురు భక్తులకు స్వల్పగాయాలయ్యాయి. మిర్యాలగూడకు చెందిన ఓ కుటుంబం ప్రయాణిస్తున్న కారు 13వ మలుపు వద్ద అదుపుతప్పింది. క్రాష్‌బ్యారియర్‌ను ఢీకొంది. ఒకరు గాయపడ్డారు.

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల నగరోత్సవం



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల నగరోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ముక్కంటి ఆలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులు పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వారం రోజల పాటు సాగిన పెద్దకొట్టాయి ఉత్సవం పౌర్ణమితో ముగిసింది.

పురవీధుల్లో ఊరేగుతున్న స్వామి అమ్మవారు

అది పరువు హత్యే

●యువతి మృతి కేసులో వీడిన మిస్టరీ



విలేకర్లతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

చంద్రగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలం నరసింగాపురంలో యువతి మృతి కేసులో మిస్టరీ వీడింది. పరువు హత్యగానే తేలింది. కూతురు తన మాట విననందుకు చివరికి తల్లే కడతేర్చింది. శనివారం రాత్రి విలేకర్ల సమావేశంలో డీఎస్పీ ప్రసాద్ ఈ కేసు వివరాలను వెల్లడించారు. నరసింగాపురం గ్రామానికి చెందిన యువతి(16) రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం హరిజనవాడకు చెందిన అజయ్‌లు ప్రేమించుకున్నారు. ఈక్రమంలో నిఖిత గర్భం దాల్చింది. దీనిపై ఆమె తల్లి సుజాత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అజయ్‌పై ఫోక్సో కేసు నమోదు చేశారు. ఇటీవల బెయిల్‌పై విడుదలైన అజయ్‌ను సదరు యువతి మళ్లీ కొద్ది రోజులుగా కలుస్తోంది. ఇతర కులస్థుడుని ప్రేమించడాన్ని వ్యతిరేకించిన సుజాత తన కుమార్తెను మందలించింది. అయినా తల్లి మాటలేదు. దీంతో తల్లి ఆగ్రహంతో కుమార్తెను కొట్టి ముక్కు, నోరు మూసేసింది. ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసింది. దీనిని సహజ మరణంగా చిత్రీకరించేందుకు యువతి తల్లి ప్రయత్నించింది. పోలీసుల విచారణలో ఈ విషయం ఒప్పుకున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. నిందితురాలిని అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామన్నారు. కేసును 72 గంటల్లో చేదించినందుకు పోలీసులు గోపి, మునిరత్నం, పురందర్, సీసీఎస్ కానిస్టేబుల్ రవిప్రకాష్‌లను అభినందించారు. రివార్డులను అందించారు. సమావేశంలో సీఐ సుబ్బరామిరెడ్డి, ఎస్ఐ అనిత, పాల్గొన్నారు.

ఐడబ్ల్యూఎన్ ఏపీ చాప్టర్
చైర్‌పర్సన్‌గా చాందిని, వైస్‌గా ఉష



కమిషనర్ మౌర్యను సత్కరిస్తున్న ఐడబ్ల్యూఎన్ ప్రతినిధులు

తిరుపతి, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ)అనుబంధంగా ఉన్న ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ (ఐడబ్ల్యుఎన్) ఏపీ చాప్టర్ 2025-26 సంవత్సరానికి కొత్త ఆఫీస్ బేరర్లను శనివారం ఓ హోటల్లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. అవెరా ఏఐ మొబిలిటీ సహ వ్యవస్థాపకురాలు చాందిని చందన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌గా ఉష నియమితులయ్యారు. ఈ సందర్భంగా సహకార శక్తితో పురోగతిని వేగవంతం చేయడమన్న అంశంపై ఒక సదస్సు నిర్వహించారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, తుడా వీసీ ఎన్. మౌర్య పాల్గొని ప్రసంగించారు. అన్ని రంగాలలో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం గురించి వివరించారు. సీఐఐ ఏపీ చైర్మన్ మురళీకృష్ణ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దార్శనికతతో ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారుకావచ్చన్నారు. అనంతరం కమిషనర్ మౌర్యను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గల్లా రమాదేవి, మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

తుంబురతీర్థానికి పోటెత్తిన భక్తులు
సందర్శించిన 14,500 మంది భక్తులు

తిరుమల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థంగా భాసిల్లుతున్న తుంబుర తీర్థానికి భక్తులు పోటెత్తారు. శనివారం 14,500 మంది భక్తులు దర్శించుకున్నారు. తుంబరు తీర్థ ముక్కోటి సందర్భంగా శుక్ర, శనివారాల్లో భక్తులను తీర్థానికి అనుమతించారు. శుక్రవారం 3,500 మంది, శనివారం 11 వేల మంది భక్తులు అడవుల్లోని తీర్థానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించి తుంబురనాథుడిని దర్శించుకున్నారు. టీటీడీ పటిష్ఠ ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తీర్థాన్ని సందర్శించారు. గోగర్భం డ్యాం వద్ద భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు ఇవ్వడంతో పాటు వైద్య సేవలు అందించారు.

హిందూ ధర్మ రక్షణ అందరి బాధ్యత



మాట్లాడుతున్న వశిష్ఠాశ్రమ పీఠాధిపతి స్వరూపానందగిరి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శుకబ్రహ్మ ఆశ్రమంలో శనివారం వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతి విద్యా స్వరూపానందగిరి స్వామి ఆధ్వర్యంలో ఆశ్రమ వార్షికోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక సభలో వశిష్ఠాశ్రమ పీఠాధిపతి స్వరూపానందగిరి స్వామి ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో సెల్‌ఫోన్ మాయలో చిన్నారుల భవిష్యత్తు అంధకారంలో పడిపోతుందని, ఈ మురికి కూపం నుంచి బయటకు రావడానికి ఆశ్రమాల్లో నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. హిందూ ధర్మ రక్షణకు ప్రతి కుటుంబం బాధ్యతగా భావించి ఒక సంతానానికి ఆశ్రమ విద్య అందించాలన్నారు. గృహస్థాశ్రమం నుంచి బిడ్డలు రాకపోతే హిందూ ధర్మం పరిరక్షణ మనుగడ ఎలా సాధ్యమన్నారు. జనాభా పెరుగుదల ఆవశ్యకతను ప్రభుత్వాలు గుర్తించి బిడ్డలను కనడంపై ఉన్న ఆంక్షలు ఎత్తివేశారని గుర్తు చేశారు. అనంతరం విశేష పూజలు, భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆధ్యాత్మిక వేత్తలు పాల్గొన్నారు.

శ్రీధర్స్ విద్యార్థుల జయకేతనం



శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులతో చైర్మన్ శ్రీధర్, అధ్యాపకులు

తిరుపతి(విద్య), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో తిరుపతి ఏఐఆర్ బైపాస్ రోడ్డులోని శ్రీధర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో జయకేతనం ఎగురవేశారని చైర్మన్ మద్దినేని శ్రీధర్ పేర్కొన్నారు. ప్రథమ ఎంపీసీలో ఉమామహేశ్వర్ 465 మార్కులు, నిత్య శ్రీకళ్యాణి, లీనాశ్రీ 464, శ్రీకర్‌రెడ్డి 463, యామిని, పనుష్య, వాసవి, మానస 462, షామితరెడ్డి, యశ్విత 460 మార్కులు పొందారు. 37 మంది విద్యార్థులు 450కి పైగా మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీలో జ్యోష్నా 433, రక్షిత 426, దివ్య 422, ధన్యత, ప్రియదర్శిని 419 మార్కులు పొందగా 10 మంది 410కి పైగా మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్లో వన్షిక, మహ్మద్ ఇమ్రాన్ 987, నిఖిలేశ్వర్ 985, యుక్త 984, మహ్మద్ తాలిబ్, పోషిత 980 మార్కులు పొందగా 28 మంది 950కి పైగా మార్కులు సాధించారు. వీరిని అడ్మినిస్ట్రేటివ్ సీఈఓ వాణిశ్రీ, అధ్యాపకులు అభినందించారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి

కనులపండువగా రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

కోట, ఏప్రిల్ 12: కోట మండలం గూడలిలోని కామాక్షీదేవి సమేత సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. కామాక్షీదేవి సంగమేశ్వరుడు కొలువైన రథాన్ని భక్తులు పోటీపడి లాగారు. అలాగే రథంపై మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి రథాన్ని లాగితే తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. భక్తులు అడుగడుగునా కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.

ఆక్రమణలను తొలగించండి



మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆక్రమణలు తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పంటా శ్రీనివాసులురెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటీ రోడ్లు ఆక్రమణలను గురయ్యాయన్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారిందని, అధికారులు సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో ఆక్రమణలు జరుగుతున్నా ఒక్క హైస్కూల్ రోడ్డులో మాత్రమే ఓ కోర్టు విషయమై ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో వేమయ్య, బ్రహ్మయ్య, సుబ్బరామరాజు పాల్గొన్నారు.

కాళంగి నదిలో మహిళ మృతదేహం

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణంలోని హోలీక్రాస్ హైస్కూల్ వెనుక కాళంగి నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని శనివారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ బ్రహ్మనాయుడు ఘటనాస్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మన్నారుపోలూరు వీఆర్వో మాధవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలు ఎరుపురంగు జాకెట్, నలుపు, ఎరుపు గళ్లల చీర ధరించి ఉంది. సుమారు 50 సంవత్సరాలు వయస్సు ఉంటుందని పోలీసులు చెప్పారు.

టీషర్టుల ఆవిష్కరణ



టీషర్టులను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): బెస్ట్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన టీషర్టులను ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బెస్ట్‌ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించనుండడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మస్తాన్, వెంకటేష్, ప్రనూష్, ఇంద్రవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు ప్రారంభం



మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న రాజనేని శ్రీనివాసులు నాయుడు

చిల్లకూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కలవకొండ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్మించిన మరుగుదొడ్లను శనివారం ట్రస్ట్ ఫౌండర్ రాజనేని శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 7లక్షలతో 6 గదుల మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రాజనేని రామయ్య నాయుడు, ఈవో రవికృష్ణ, యరటపల్లి జానకిరామిరెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, ఉడతా శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బాబు, ప్రజేంద్రరెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో షంషాద్ బేగం అన్నారు. శనివారం పట్టణంలోని సోమసానిగుంట, పూజరి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి రెండేళ్ల వరకు ఐరన్ ఉండే పోషకాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, గర్భిణులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణం

వెంకటగిరి టౌన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వెలమపాళెంలో ఉన్న ద్రౌపది, ధర్మరాజు, సీతారామ, లక్ష్మణ, ఆంజేయస్వామి దేవస్థానంలో శనివారం సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఉభయ దాతలు గుమ్మళ్లపు డిల్లీబాబు ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు, సాయంత్రం కల్యాణం నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో సీతా రాములు

రైలు ఢీకొని వృద్ధుడి మృతి



గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక రైల్వేస్టేషన్‌లో శనివారం ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందాడు. రైల్వే జీఆర్ పోలీసుల వివరాల మేరకు... స్థానిక ఒకటో ప్లాట్‌ఫాం దక్షణం వైపు గుర్తుతెలియని 60 ఏళ్ల వయస్సు కలిగిన వృద్ధుడు పట్టాలు దాటుతుండగా బెంగళూరు నుంచి గౌహతి వెళ్లే ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వృద్ధుడిని ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు పసుపు చార్ల చొక్కా, ఎర్రపంచె ధరించివున్నాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బస్టాండులోనే ద్విచక్ర వాహనాల పార్కింగ్

నో పార్కింగ్ బోర్డు పెట్టినా బేఖాతరు



బస్టాండులో నో పార్కింగ్ బోర్డు ఎదురుగానే నిలిపిన ద్విచక్ర వాహనాలు

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ బస్టాండు ద్విచక్ర వాహనాల పార్కింగ్ ప్రదేశంగా మారిపోయింది. బస్టాండులో ద్విచక్ర వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసి వెళ్లిపోతున్నా ఆర్టీసీ అధికారులు గానీ, పోలీసులు పట్టించుకోవడం లేదు. ఒక్కో సందర్భంలో బస్సులను సైతం బస్టాండు నుంచి బయటకు తియలేని పరిస్థితి నెలకొంటోంది. మున్సిపాలిటీ అధికారులు వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్టాండు వద్ద ప్రజల సౌకర్యార్థం మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆ చలి వేంద్రం వద్దకు వెళ్లేందుకు దారిలేకుండా ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేస్తున్న పట్టించుకునేవారే కరువయ్యారు. చలివేంద్రం పక్కన నో పార్కింగ్ బోర్డు ఉన్నా వాహనదారులు అక్కడే పార్కింగ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆర్టీసీ బస్టాండులో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గురుకులాలు



కళాశాల టాపర్లుగా నిలిచిన కోట అంబేద్కర్ గురుకులం విద్యార్థి క్రాంతి, బీసీ గురుకులం విద్యార్థి మోహన్‌బాబు, దొరవారిసత్రం బీసీ గురుకులం విద్యార్థులు నాగవినయ్, జి.లోకేష్

కోట, ఏప్రిల్ 12: ఇంటర్ ఫలితాల్లో గురుకులాల విద్యార్థులు సత్తా చాటారు. కోట మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో 54మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. క్రాంతి 975 (ఎంపీసీ), సింహాద్రి 918(బైపీసీ) మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. అదేవిధంగా చిట్టేడులోని యానాదుల గురుకుల కళాశాలలో 72మందికి గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. రూకేష్ 951(ఎంపీసీ), శ్రీనాథ్ 924(బైపీసీ), జగదీష్ 953(ఒకేషనల్) మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారు. అలాగే కోటలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకులంలోనే 117మందికి గాను నూరుశాతం ఫలితాలు సాధించారు. మోహన్‌బాబు 982(ఎంపీసీ), మధు 970(బైపీసీ), చక్రధర్ 971(ఎంఈసీ) మార్కులతో టాపర్స్‌గా నిలిచారు. చిట్టేడులోని నల్లప్పరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 57శాతం, కోటలోని ఏవీకేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 93శాతం ఉత్తీర్ణత సాధించారు.

దొరవారిసత్రం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో దొరవారిసత్రం బీసీ గురుకుల కళాశాల రెండో సంవత్సరం విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 119 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ విద్యార్థి బి.నాగవినయ్(982/1000), బైపీసీలో జి. లోకేష్ (978/1000), సీఈసీలో ఉమామహేష్(933/1000) మార్కులు సాధించారు. మొదటి సంవత్సర విద్యార్థులు 122 మంది పరీక్షలు రాయగా 121 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో ఎం.మనోజ్, ఎన్.దీక్షిత్ (463/470) మార్కులు సాధించారు. బైపీసీలో దస్తగిరి(434/440), ఎంఈసీలో సి.మహేష్(479/500), సీఈసీలో ఎస్‌కే.ఫజూలా (414/500) మార్కులు సాధించారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోనూ వంద శాతం ఫలితాలు సాధించారు. రెండో సంవత్సరం విద్యార్థులు 28మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు. ఎన్.లహరి 969/1000 మార్కులు సాధించింది. అలాగే మొదటి సంవత్సరం విద్యార్థులు 33 మంది పరీక్షలు రాయగా 32 మంది అందరూ ఉత్తీర్ణులయ్యారు. మావిళ్లపాడు మోడల్ స్కూల్‌లో సీనియర్ ఇంటర్‌లో 19 మంది పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ విద్యార్థిని ఎస్.దేవసన్ని 843/1000 మార్కులు సాధించి పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. జూనియర్ ఇంటర్‌లో 39 మందికి 26 మంది ఉత్తీర్ణులయ్యారు.

గూడూరు: పట్టణంలోని ఎస్‌కేఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో 62 శాతం, రెండో సంవత్సరం 71శాతం ఉత్తీర్ణత సాధించారు.

బాలాయపల్లి: మండలంలోని వెంకగమాంబపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటారు. సీనియర్ ఇంటర్ విద్యార్థులు 22 మంది పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 25 మందికి 14 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ రాంగోపాల్ తెలిపారు. సీనియర్ బైపీసీ విద్యార్థిని ఎం.గాయత్రి 952 మార్కులు, సీనియర్ సీఈసీ విద్యార్థి ఎంజశోభారాణి 933 మార్కులు సాధించారు.

వెంకటగిరి టౌన్: పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరంలో 71.6 శాతం, ద్వితీయ సంవత్సరంలో 82శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ తులసీజ్యోతి తెలిపారు. ఎంపీసీలో కె.మునికుమార్ 463, సీఈసీలో వై.శిరీషా 423 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.ధవనిక 969, బైపీసీలో దామినీ పద్మావతి 961 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తులసీజ్యోతి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మొదటి సంవత్సరంలో 51శాతం, ద్వితీయ సంవత్సరంలో 67శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు.

నాయుడుపేట: మండలంలోని పుదూరు బాలికల గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 99శాతం, మొదటి సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్స్‌పాల్ రూత్ రమోలా తెలిపారు. అలాగే నాయుడుపేట బాలుర గురుకులంలో ద్వితీయ సంవత్సర ఫలితాల్లో 88.89 శాతం, మొదటి సంవత్సరంలో 78.12 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ దాదాపీర్ తెలిపారు. నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సర ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్స్‌పాల్ డాక్టర్ గురవయ్య తెలిపారు.

వైభవంగా శ్రీరాముడి గరుడసేవ



గరుడవాహనంపై శ్రీరామచంద్రుడు

గూడూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోనేటిమిట్టలోని కోదండ రామాంజనేయస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించి విశ్వక్సేనా ప్రార్థన, సర్వదైవత్య హోమం, బలిహరణ, మోహిని ఉత్సవం జరిపారు. రాత్రికి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి గరుడ వాహనంపై ఉంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీనివాసులు, కృష్ణమ్మ, రవిస్వామి, రేవతమ్మ కుటుంబసభ్యులు ఉభయదాతలుగా వ్యవహరించారు.

హనుమాన్ శోభాయాత్ర

కోట, ఏప్రిల్ 12: మండల పరిధిలోని కేశవరం, చిట్టేడు, కోటలో గల ఆంజనేయస్వామి ఆలయాలు, విగ్రహాల వద్ద శనివారం హనుమాన్ శోభాయాత్ర వేడుకలు జరిగాయి.ఆంజనేయస్వామి విగ్రహాలకు అభిషేకాలు చేసి విశేషంగా అలంకరించారు. కోటలోని ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారి ప్రతిమలతో గ్రామోత్సవం నిర్వహించారు.

చెంగాళమ్మ ఆలయంలో చండీయాగం



యాగంలో పాల్గొన్న ఉభయదాత శ్రీనివాసులురెడ్డి

సూళ్లూరుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయంలో శనివారం మహా చండీయాగం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యాగశాల మండపంలో అమ్మవారి ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసి వేదపండితులు, మంత్రోచ్ఛరణల నడుమ యాగం నిర్వహించారు.పోతిరెడ్డి శ్రీనివాసులురెడ్డి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

వెంకయ్య నాయుడికి ఘన స్వాగతం



వెంకయ్య నాయుడికి స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

నాయుడుపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి రేణిగుంట విమానాశ్రయంలో శనివారం నాయుడుపేట బీజేపీ నాయకులు పుష్పగుచ్ఛాలతో స్వాగతించారు. తిరుపతిలో జరిగిన 'వన్ నేషన్ - వన్ ఎలక్షన్' సదస్సుకు విచ్చేసిన వెంకయ్య నాయుడికి బీజేపీ నాయకులు విజయభాస్కర్, కొప్పోలు సుబ్రహ్మణ్యం, దువ్వూరు మధురెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

మైనింగ్ ప్రాంతాల సందర్శనకు అనుమతి తీసుకోవాలి

ఎమ్మెల్సీ, వైసీపీ నాయకులను అడ్డుకున్న పోలీసులు



నిరసన తెలిపేందుకు వెళుతున్న ఎమ్మెల్సీ మేరిగ, వైసీపీ నాయకులు

గూడూరు అర్బన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని తుంగపాళెం సమీపంలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారంటూ అక్కడ నిరసన తెలిపేందుకు వెళుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైసీపీ నాయకులను శనివారం పోలీసులు అడ్డుకున్నారు. మండలంలోని తుంగపాళెం సమీపంలో మైనింగ్ జరుగుతోందని, ఆ ప్రాంతానికి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ వెళుతున్నట్లు సోషల్ మీడియా ద్వారా సమాచారం అందించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు మైనింగ్ ప్రాంతాన్ని సందర్శన చేపట్టాలంటే ఆ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని, అనుమతి లేకుండా సందర్శన చేపడితే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందంటూ ఎమ్మెల్సీతో పాటు వైసీపీ నాయకులను అడ్డుకున్నారు. స్థానిక సనత్ నగర్‌లోని ఎమ్మెల్సీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వెళ్తున్న వైసీపీ నాయకులతో పాటు ఎమ్మెల్సీని గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తుంగపాళెం సమీపంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ జరుగుతోందన్నారు. రాత్రి సమయాల్లో చట్టవిరుద్ధంగా క్వార్ట్జ్ తవ్వకాలు చేపడుతున్నారని, అక్రమ మైనింగ్‌ను పరిశీలించేందుకు వెళుతున్న తనను పోలీసులు అడ్డుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. అక్రమ గృహ నిర్బంధాలను ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చేవూరు విజయ్‌మోహన్‌రెడ్డి, గురవయ్య, సునీల్‌రెడ్డి, వాసు, శుభాన్, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సాయం



కోట, ఏప్రిల్ 12: కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాళెం గ్రామానికి చెందిన షేక్ ఆఫ్రీన్ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండ డంతో వైద్య ఖర్చులకు కోసం వైసీపీ నేత నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి, అతని స్నేహితులు రూ.73వేలు అందజేశారు.

పుత్తూరు వార్తలు

ఇంటర్‌లో ప్రభుత్వ కళాశాలల ప్రతిభ



ప్రేమ్‌కుమార్ | కమలశ్రీ | కీర్తన


పుత్తూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పుత్తూరు మండలంలోని మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శనివారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వ బాలికల కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 262 మంది విద్యార్థులకు గాను 164 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షల్లో 223 మంది గాను 165 మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ రఘు తెలిపారు. ద్వితీయ సంవత్సర పరీక్షల్లో కమలశ్రీ 987, రమ్య 956 మార్కులు సాధించారని చెప్పారు. ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ బాలుర కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 160 మందికి గాను 67 మంది, ద్వితీయ సంవత్సరంలో 153 మందికి 97 మంది పాసయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ప్రేమ్‌కుమార్ 977, ఛత్రపతి 960 మార్కులు సాధించారని అన్నారు. గోపాలకృష్ణాపురం ప్రభుత్వ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 41 మందికి 38 మంది, ద్వితీయ సంవత్సరంలో 44 మందికి 40 పాసయ్యారని ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో నిఖిత 942 మార్కులు, శిరీష 927 మార్కులతో అత్యధిక మార్కులు సాధించారని పేర్కొన్నారు. హిమజ ప్రైవేట్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో కీర్తన 977 మార్కులు, దివ్యదర్శిని 968 మార్కులు సాధించారని యజమాని సురేంద్రరాజు తెలిపారు.

వడమాలపేట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల్లో 243 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ చంద్రమ్మ చెప్పారు. మొదటి సంవత్సరంలో 166 మంది పరీక్షలు రాయగా 131 మంది, రెండవ సంవత్సరం పరీక్షల్లో 123 మంది రాయగా 112 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని చాందిని 979/1000మార్కులు, ప్రథమ సంవత్సరం బైపీసీ విద్యార్థిని సుజాత 419/440 అత్యధిక మార్కులు సాధించినట్లు చెప్పారు.

ఎగువగూళూరు ప్రాథమిక పాఠశాలను మూయకండి

పుత్తూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పుత్తూరు మండలంలోని ఎగువ గూళూరు ప్రాథమిక పాఠశాలను దిగువగూళూరు పాఠశాలలో విలీనం చేయరాదని కోరుతూ ఆ గ్రామస్థులు శనివారం ఎంఈవో తిరుమలరాజుకు వినతిపత్రం అందించారు. 70 ఏళ్లుగా కొనసాగుతున్న పాఠశాలను మూసివేయాలని నివేదిక ఇవ్వడం తగదని తెలిపారు. పాఠశాలలో అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయని పత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై ఎంఈవో స్పందిస్తూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచితే విలీనం నిలుపుదల చేస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య, పాఠశాల ఛైర్మన్ ఝాన్సీ, నీలవేణి, విద్య సరస్వతి, లక్ష్మి పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి గ్రామోత్సవం



గ్రామోత్సవంలో శ్రీనివాసుడు

వడమాలపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అప్పలాయగుంటలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీవారి గ్రామోత్సవం, ఊంజల్ సేవ వైభవంగా నిర్వహించారు. వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ నాంచారులతో ప్రసన్న వెంకటేశ్వర స్వామిని సర్వాభరణాలు, పూలమాలలతో అలంకరించి వేదమంత్రాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ ఊంజల్ సేవ నిర్వహించారు. అనంతరం సర్వాలంకార భూషితుడైన పద్మావతీ ఆండాల్ సమేత స్వామి వారిని మేళాతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గతుకుల రోడ్డుకు మరమ్మతులు



మరమ్మతులు చేస్తున్న ఏఎం పురం - ఎస్బీఆర్ పురం రోడ్డు

వడమాలపేట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రైల్వే బ్రిడ్జిల మరమ్మతులతో రాకపోకలకు ఎస్బీఆర్‌పురం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మజ్జిగ గుంట వద్ద ఉన్న రెండు అండర్ బ్రిడ్జిలకు మరమ్మతు పనులు చేపడుతున్నారు. దీంతో గ్రామానికి వెళ్లే ప్రజలు ఏఎంపురం రోడ్డు మీదుగా వెళ్లాల్సి ఉంది. ఏఎంపురం నుంచి ఎస్బీఆర్‌పురం రోడ్డుకు ప్రత్యామ్నాయంగా ఉన్న రోడ్డు గతుకుల మయంగా ఉంది. ప్రజల ఇబ్బందులను గుర్తించిన సర్పంచి మణిరాజు సుమారు 750 మీటర్ల మట్టి రోడ్డుకు ఎర్ర మట్టి తోలించి మరమ్మతులు చేయించారు.

విద్యార్థులతో బాలనటుడు చిట్‌చాట్



విద్యార్థులతో మాట్లాడుతున్న భానుప్రకాష్

వడమాలపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తండేల్, విమానం, కేజీఎఫ్, కింగ్‌డమ్ సినిమాల్లో నటించి బాలనటుడిగా ప్రశంసలు అందుకున్న భానుప్రకాష్ శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో చిట్ చాట్ చేశారు. సినిమా విశేషాలతోపాటు ఆయన చేసిన మిమిక్రీ ఆకట్టుకుంది. పాఠశాల ఉపాధ్యాయుడు, కవి సురేంద్ర పాటలు రాసిన శిశిరం సినిమాలో బాలనటుడిగా నటిస్తున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భానుప్రకాష్‌ను సన్మానించారు. విద్యార్థులు సెల్ఫీలు దిగారు.

అధికారులూ అధైర్య పడొద్దు.. అండగా ఉంటా



అంగన్‌వాడీ హెల్పర్లకు నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నిక్కచ్చిగా పని చేసే అధికారులు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, అలాంటి అధికారులకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆదిమూలం అన్నారు. శనివారం పిచ్చాటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యవేడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఐదుగురికి, పిచ్చాటూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ముగ్గురికి కలిపి మొత్తం 8మంది అంగన్వాడీ హెల్పర్లకు నియామక పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ హెల్పర్ పోస్టుల నియామకం పారదర్శకంగా జరిగిందన్నారు. పోస్టులు పొందిన వారిని ఎవరైనా తన పేరు చెప్పి డబ్బులు అడిగినా ఇవ్వొద్దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తనను ఎన్నికల్లో ఓడించాలని కుట్రలు చేసిన వారే తనపై కుయుక్తులు పన్నుతున్నారని, ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. సత్యవేడు, పిచ్చాటూరు సీడీపీవోలు దేవకుమారి, శోభారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వంతెనపై లారీని ఢీకొన్న కారు

● పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్



వంతెనపై లారీని ఢీకొన్న కారు

రేణిగుంట, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వంతెనపై లారీని కారు ఢీకొనడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయిన సంఘటన శనివారం రాత్రి కేఎల్ఎం హాస్పిటల్ కూడలి సమీపంలోని రైల్వే వంతెనపై చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు తిరుచానూరు బైపాస్ నుంచి రేణిగుంట వైపు వస్తున్న కారు వన్‌వేలో వంతెనపై ముందు పోతున్న లారీని వెనుక వైపు నుంచి ఢీకొనడంతో రెండు వైపులా అరగంటసేపు ట్రాఫిక్ ఎక్కడికక్కడ ఆగిపోయింది. గాజులమండ్యం సీఐ మురళీకృష్ణ పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.

ప్రైవేటు పాఠశాలల్లో ఒంటి పూట తరగతులు నిర్వహించాలి

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో కూడా ఒంటి పూట తరగతులను నిర్వహించాలని ఎంఈవోలు రవీంద్రనాథ్, మునిసుబ్రహ్మణ్యం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల సమయపాలనను శనివారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రభుత్వం ఒంటి పూట తరగతులను నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఉదయం 7.45 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పాఠశాలలను నిర్వహించాలని తెలిపారు. రెండు పూటలా నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేటి నుంచి గ్రామ సభలు

రేణిగుంట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 19 పంచాయతీల్లో ఆదివారం నుంచి మూడు రోజుల పాటు గ్రామ సభలు నిర్వహించనున్నారు. రేణిగుంట మేజర్ పంచాయతీ సర్పంచ్ నాగేశం అందుబాటులో లేని కారణంగా 16వ తేదీ ఉదయం గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఆ పంచాయతీ కార్యదర్శి మణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

భక్తులకు మెరుగైన సేవలు అందించాలి



అన్నదానాన్ని పరిశీలిస్తున్న ఈవో బాపిరెడ్డి

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఈవో బాపిరెడ్డి అధికారులకు సూచించారు. ఆలయంలోని పలు విభాగాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. వరుస సెలవులు రావడంతో ముక్కంటి ఆలయాన్ని దర్శించుకునేందుకు విచ్చేసే భక్తుల సంఖ్య పెరిగింది. దాంతో భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ఈవో బాపిరెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. క్యూలైన్లు, తాగునీటి సరఫరా, అన్నదానం కేంద్రాలను పరిశీలించారు. ఆలయ అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.

శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వర స్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం శనీశ్వర స్వామి సన్నిధిని అర్చకులు శుద్ధి చేసి, వేదమంత్రాలతో సంకల్పం పూజలు నిర్వహించారు. అనంతరం శని భగవానుడి ప్రీతి కోసం విశేషంగా తైలాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆటో బోల్తా: మహిళ మృతి



మునెమ్మ మృతదేహం

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆటో అదుపుతప్పి గుంతలో పడి బోల్తా పడటంతో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కేటి రోడ్డు పదవమైలు గ్రామం దగ్గర చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. కేవీపురం మండలం తిమ్మాభూపాలపురం గ్రామానికి చెందిన పుల్లారెడ్డి, భార్య మునెమ్మ(55), కుమారుడు భక్తవత్సలరెడ్డితో కలిసి ఉల్లిపాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. శనివారం వరదయ్యపాళెం వారాంతపు సంతకు ఆటోలో ఉల్లిపాయలు తీసుకెళుతుండగా మండలంలోని పదవమైలు దగ్గర ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడి బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న మునెమ్మ కింద పడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పుల్లారెడ్డికి, భక్తవత్సలరెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. మునెమ్మను పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విశ్వనాథ నాయుడు తెలిపారు.

జీతం బకాయిలు చెల్లించాలి

నారాయణవనం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా జలదంకి పీహెచ్‌సీలో పనిచేసిన కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్ రసూల్‌కు ఆపేసిన 18 నెలల జీతాన్ని చెల్లించాలని ఏపీ ల్యాబ్ టెక్నీషియన్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు, నారాయణవనం పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్‌బాబు డిమాండ్ చేశారు. జిల్లా యూనియన్ నాయకులు తులసీరాం, సిద్దారెడ్డి, అరుణప్రసాద్, బాలాజీలతో కలిసి శనివారం మీడియాతో మాట్లాడుతూ జీతం చెల్లించకుండా రసూల్‌ను ప్రభుత్వం వేధిస్తుందని వాపోయారు. వెంటనే రసూల్‌కు బకాయి పడ్డ జీతాన్ని ప్రభుత్వం చెల్లించాలని కోరారు.

ఘనంగా హనుమాన్ జయంతి

బుచ్చినాయుడుకండ్రిగ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గాజులపెళ్లూరు, కంచనపుత్తూరు, జోగికండ్రిగ, కల్లివెట్టు, పల్లమాల గ్రామాల్లో హనుమాన్ జయంతిని భక్త బృందం శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో సీతారాముల విగ్రహాలకు అభిషేకాలు చేసి, పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

అన్నదానంలో సిబ్బంది నిర్లక్ష్యం

● అసంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులు



అన్నదానంలో అర్థ అరిటాకులో భోజనాలు చేస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయ అన్నదాన కేంద్రంలో భోజనం వడ్డించే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలోని సువద మండపం పక్కనే అన్నదాన కేంద్రం ఉంది. రోజూ వేలాది మంది భక్తులకు ఇక్కడ అన్నప్రసాదాన్ని ఆలయం నుంచి పంపిణీ చేస్తుంటారు. భక్తులకు నాణ్యమైన భోజనం, ప్రసాదాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం, దేవదాయ శాఖ అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నారు. కానీ ఇక్కడి అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరిని విడనాడటం లేదు. భక్తులకు భోజనం వడ్డించే ముందు టేబుళ్లను శుభ్రంగా తుడవాలి. ఆపై పూర్ణమైన అరిటాకులు విస్తరిగా పరచాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా చింపేసిన సగం అరిటాకులను భక్తుల ముంగిట పెడుతున్నారు. అన్నప్రసాదాలను వడ్డించే సమయంలో ప్రతి ఒక్క సిబ్బంది తల నుంచి వెంట్రుకలు రాలకుండా క్యాప్‌ను ధరించాలి. చేతులకు గ్లౌజులు తొడుక్కుని అత్యంత స్వచ్ఛంగా ఎలాంటి మురికి, చెమట తాకకుండా భోజనాన్ని భక్తులకు సమర్పించాలి. ఈ నిబంధనలు అన్నదాన సత్రంలో కనిపించడం లేదు. ఉన్నతాధికారి తనిఖీ చేసిన సమయంలో మాత్రం అంతా బాగున్నట్లు ప్రదర్శన చేస్తున్నారు. అన్నదాన కేంద్రంలో సిబ్బంది నిర్లక్ష్య వైఖరి విడనాడాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వైభవంగా కాశీ విశాలాక్షి సమేత విశ్వనాథుడి కల్యాణోత్సవం



వరదయ్యపాళెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచరపాళెంలో వెలసిన కాశీ విశాలాక్షి సమేత విశ్వనాథస్వామి కల్యాణోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శివరాత్రికి జరగాల్సిన కల్యాణోత్సవం అనివార్య కారణాలతో ఆగిపోయింది. పౌర్ణమి శుభ తిథి సందర్భంగా ఆలయ నిర్వాహకులు సుబ్రహ్మణ్యం, రేవతి దంపతులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



వంతెనపై నిలిచిపోయిన కంటైనర్

వరదయ్యపాళెం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కడూరు బ్రిడ్జిపై శనివారం ఒక కంటైనర్ లారీ డివైడర్లకు ఢీకొని వంతెనపై గాల్లో తేలుతూ నిలిచిపోయింది. దీంతో గంట పాటు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో కంటైనర్‌ను పక్కకు తీసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

నేడు సాయిబాబా సత్సంగ కేంద్ర వార్షికోత్సవం

కేవీబీపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) మండల కేంద్రంలోని సాయిబాబా సత్సంగ కేంద్ర 18వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం దీపారాధన, సాయి నామంతో ప్రారంభమై రాత్రి సాయి ప్రసాద వినియోగం వరకు కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

మార్క్ శంకర్ కోలుకోవడం సంతోషకరం



కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పిస్తున్న జనసేన నాయకులు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిన్న కొడుకు మార్క్ శంకర్ కోలుకోవడం సంతోషకరమని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి వినుత అన్నారు. తిరుమల జపాలిలో శనివారం అంజనేయ స్వామిని దర్శించుకుని 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు సమర్పించారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ... ఇటీవల మార్క్ శంకర్ సింగపూర్లో అగ్నిప్రమాదంలో గాయపడిన సమయంలో సురక్షితంగా బయటపడాలని అంజనేయ స్వామికి మొక్కుకున్నట్లు తెలిపారు. పూర్తిగా కోలుకునే వరకు పవన్ కల్యాణ్, మార్క్ శంకర్ గోత్రనామాలతో భగవంతుడి ఆశీస్సుల కోసం అర్చనలు జరిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కావలి శివకుమార్, రవికుమార్ రెడ్డి, లక్ష్మి, రాజ్యలక్ష్మి, సురేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డిమిట్టలోనే తరగతులు నిర్వహించాలి

రేణిగుంట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఏర్పేడు మండల పరిధిలోని వడ్డి మిట్టలో ఉన్న మండల పరిషత్ పాఠశాలలోనే 3,4,5 తరగతులు కొనసాగించాలని పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. శనివారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు అత్యవసర సమావేశం నిర్వహించారు. పాఠశాల కమిటీ సభ్యులు మాట్లాడుతూ 117 జీవో ద్వారా ఇక్కడ చదువుకుంటున్న 3,4,5 తరగతులకు చెందిన 35 మంది విద్యార్థులను రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు పంపడం వలన ఇబ్బందులకు గురవుతారని చెప్పారు. ఇక్కడే తరగతులు నిర్వహించేలా ఎంఈవో చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

వేడుకగా పాండురంగ స్వామి అగ్నిగుండ మహోత్సవం

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): తొట్టంబేడు మండలం పెన్నలపాడులో శనివారం పాండురంగ స్వామి అగ్నిగుండ మహోత్సవం వేడుకగా జరిగింది. పాండురంగ స్వామికి గ్రామస్తులు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమం జరిగింది. రాత్రి అగ్నిగుండ మహోత్సవంతో వేడుక ముగిసింది. టీడీపీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు పాండురంగ స్వామిని దర్శించుకున్నారు. స్థానికులు ఘనంగా ఆహ్వానం పలికి సత్కరించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు మెస్సర్స్ శ్రీరాం ఫైనాన్స్ లిమి టెడ్, తిరుపతి బ్రాంచ్ మేనేజర్ వారు ఇచ్చిన భోగట్టా ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి తిరుపతి జిల్లా తిరుపతి మండలం రాజీవ్‌నగర్, అన్నమయ్యనగర్ డోర్‌నెం. 3-72/బి గల ఇంటిలో కాపురముండు రవీంద్రగారి కుమార్తె పి. వినతి గారికి చెందిన ఆస్తిని రిజిస్టరు తనఖా చేయించుకుని సదరు పి. రవీంద్ర గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకు న్నారు. కావున సదరు వ్యవహార మునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి ఇచ్చులు, దార్లీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 5 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకము గా తెలియ జేయగలరు. తరువాత అభ్యంతరములకు నా కక్షిదారు బాధ్యులు కారు.

షెడ్యూలు : తిరుపతి జిల్లా రేణిగుంట సబ్ డివిజన్ తిరుపతి అర్బన్ మండలం నెం. 8 రు. మంగళం గ్రూపుకు చేరిన మంగళం గ్రామం లెక్క దాఖలా, మంగళం హరిజనవాడ ఏరియాలో సర్వేరు పుంజ సర్వే నెం. 122/2 రులో ఎ0-15 సెంట్లు గల భూమిలో గల విక్రయణాగాకు హద్దులు, కొలతలు వివరం. తూర్పు : లేట్ గుంజి చిన్నస్వామి గారు ఇతరులకు విక్రయించిన భూమి, పడమర: సర్వేనెం 172/1రు గల భూమి, ఉత్తరం: నేను నిల్పుకున్న జాగా, దక్షిణం: బాట. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమరకు ఉత్తరం వైపు అ.38లకు మీ.11.590లు, తూర్పు నుండి పడమరకు దక్షిణం వైపు అ.34లకు మీ.10.370లు, ఉత్తరం నుండి దక్షిణమునకు తూర్పువైపు అ.55లకు మీ.16.775లు, ఉత్తరం నుండి దక్షిణమునకు పడమరవైపు అ.55లకు మీ.16.775లు, మొత్తం చ.అ.1980లు లేక చ.గ.220లు గల జాగా పూరా విక్రయం.

జి.వి.సుబ్బయ్య, బి.ఎ.బి.ఎల్., అడ్వకేట్, డో.నెం.8-114/2 రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి. సెల్ : 94402 02564

బహిరంగంగా మద్యం సేవించడం తగదు

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం తగదని శ్రీకాళహస్తి ఒకటో పట్టణ సీఐ గోపి హెచ్చరించారు. పట్టణ శివారులోని గోపాలకృష్ణారెడ్డి కాలనీ పరిసర ప్రాంతాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసు నమోదు చేస్తామని స్థానికులకు అవగాహన కల్పించారు.

ఇంటర్‌లో సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు



తనుష్ - హర్షిత

సత్యవేడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాల్లో సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ సంవత్సరం పరీక్షకు 77 మంది విద్యార్థులు హాజరు కాగా, 76 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీ విద్యార్థులు పి.లక్ష్మీప్రసాద్ 981 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవగా, తనుష్ 945 మార్కులు సాధించాడు. బైపీసీలో హరిప్రియ 909 మార్కులు, సీఈసీలో అనుష్క 799, కె.తులసీరామ్ 798, వి.లోకేశ్వరి 797 మార్కులు సాధించారు. హెచ్‌ఈసీలో ఎం.విశాల్ 813, ఎం.మణి 810 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 77 మంది పరీక్షలు రాయగా 40 మంది పాసయ్యారు. ఎంపీసీలో ఎన్.లోహిత 452, ఎస్.చరిష్మా 434 మార్కులు సాధించారు. బైపీసీలో దివ్య వర్షిణి 410, సీఈసీలో ధనలక్ష్మీ 308 మార్కులు సాధించారు. ● ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్‌లో సీనియర్ ఇంటర్‌కు సంబంధించి 10కి 10మంది విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 30 మందికి 16 మంది పాసయ్యారు. సీనియర్ బైపీసీలో హర్షిత 904, సుచిత్ర 836, మునికుమారి 816 మార్కులు సాధించారు.

బాలికల గురుకులంలో వంద శాతం

సత్యవేడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల ఈ సారికూడా వంద శాతం ఫలితాలను నమోదు చేసింది. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 28 మందికి 28 మంది, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 55 మందికి 55 మంది విద్యార్థినులు పాసయ్యారు. దీంతో పాఠశాల రెండవసారి వందశాతం ఫలితాన్ని సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రసూన తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో హేమని 978, బి.ప్రియదర్శిని 977, బైపీసీలో హర్షిత 976 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఎంపీసీలో ఎన్.కీర్తి 448, బైపీసీలో 420 మార్కులు సాధించారు.



జాహ్నవి

బుచ్చినాయుడుకండ్రిగ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటారు. ఎంపీసీలో జాహ్నవి 920, భాను 834, గురవమ్మ 763 మార్కులు సాధించారు. ప్రధానోపాధ్యాయులు రమణయ్య మాట్లాడుతూ కళాశాల ఏర్పాటు చేసిన తొలి సారే విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించడంపై సంతోషం వ్యక్తం చేశారు.



లక్ష్మి - శ్రావణి

కేవీబీపురం: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో రెండవ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో 30 మందికి 30మంది పాసై 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం 34 మందికి గాను 32 మంది పాసయ్యారు. కేజీబీవీ పాఠశాలలో 2వ సంవత్సరం ఫలితాల్లో లక్ష్మి 1000కి 880 మార్కులు సాధించింది. దివ్య 1000 మార్కులకు 861 మార్కులు సాధించింది. ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరం 93 మందికి గాను 74 మంది, రెండవ సంవత్సరం 91మందికి 79 మంది ఉత్తీర్ణత సాధించారు. ఆదర్శ పాఠశాలలో శ్రావణి 1000 మార్కులకు 948 సాధించగా, మనోరంజని 938 సాధించింది, ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, కేజీబీవీ ప్రిన్సిపాల్ సుకన్య, ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందించారు.



బి.హేస్మిత - ఏ.లోకేశ్వరి

నారాయణవనం: నారాయణవనంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ ప్లస్‌లో ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు శశికళ తెలిపారు. ఎంపీసీలో బి.హేస్మిత 975, జోత్స్న 967, డి.హేమ 948 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. బైపీసీలో ఏ.లోకేశ్వరి 954, ఎస్.కావ్య 950, ఎన్.మీనా 943 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో వి.హేమలత 470 మార్కులకు గాను 426, ఎం.సుష్మ 413, టి. రోహిణి 407, బైపీసీలో ఎస్.డి.దివ్య 373 మార్కులు, కే.చరిష్మా 332, ఏ.ఢిల్లీరాణి 321 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను డిప్యూటీ డీఈవో ప్రభాకర్‌రాజు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మోహన్‌బాబు, సభ్యులు, పాఠశాల బృందం అభినందించారు.

పిచ్చాటూరు: ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ గిరిప్రకాష్, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం అభినందించారు. బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 55 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం 63 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలుర జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 36 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో రిజ్వాన 341, కావ్య 339 మార్కులు, ద్వితీయ సంవత్సరంలో రిషిబా 835, అభిరామి 748, శాలిని 772 మార్కులు సాధించారు.



ఎస్. నఫీసా - శ్వేత

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌కు సంబంధించి 65 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 38 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్‌కు సంబంధించి 74 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 51 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. సీనియర్ ఇంటర్ బైపీసీలో ఎం.సంధ్య 928, ఎంపీసీలో ఆర్.మహదీప్ 925, సీఈసీలో వీ.శిరీష 770 మార్కులు సాధించారు. ఫస్టియర్ బైపీసీలో బి.మునిపూజిత 443, ఎంపీసీలో జె.విజయ్‌కుమార్ 443, బైపీసీలో నందిని 413 మార్కులు సాధించారు.

రేణిగుంట: స్థానిక పీఎంశ్రీ జిల్లా పరిషత్ ప్లస్ పాఠశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినులు మంచి ప్రతిభ కనబర్చారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్.నఫీసా 911, జి.అనిత 900, బైపీసీలో పి.శ్వేత 907 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించడంతో పదవీ విరమణ చేసిన ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధిని విద్యార్థినులను, ఉపాధ్యాయులను అభినందించారు.

నాగలాపురం: నాగలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌కు సంబంధించి 74మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 63 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్‌కు సంబంధించి 74 మంది పరీక్షలు రాయగా 65 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు. ఒకేషనల్‌కు సంబంధించి ఫస్టియర్‌లో 26 మందికి 21మంది, సెకండ్ ఇయర్‌లో 29 మందికి24 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ● స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్లస్‌లో ఫస్టియర్‌కు సంబంధించి 32 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా 32 మంది పాసయ్యారు. సెకండ్ ఇయర్‌కు సంబంధించి 27 మంది విద్యార్థినులు హాజరు కాగా 25 మంది పాసైనట్లు హెచ్ఎం కస్తూరయ్య తెలిపారు. ఇందులో సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యార్థిని నాగజ్యోతి 956 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, PUCHHAKAYALA SEETHA (OLD NAME) W/O PASUPULETI DHANAKUMAR, R/o D.No: 8-208/A, 3rd Line, Srinagar Colony, Gandhipuram, Tirupati-517502, A.P., I Changed my Name to PASUPULETI VENKATA SEETHA MAHALAKSHMI.Henceforth, as I will be Known PASUPULETI VENKATA SEETHA MAHALAKSHMI (NEW NAME).
AJT - 1141

కావలెను

మీరు 10th క్లాస్ పాస్ అయి ఉన్నారా ! అయితే LIC భీమా సఖీ (జీతం + కమీషన్) కొరకు సంప్రదించండి. AKCS రెడ్డి, LIC of India, Tirupati. Cell : 90599 19948.
AJT - 1140

PLOTS FOR SLAE

6 లక్షలకే తిరుపతి IIT, IISER విద్యా సంస్థల ప్రక్కన ఫైనల్ అప్రూవ్డ్‌తో ప్లాట్లు డైరెక్ట్ ఓనర్ స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 95027 74175 / 79959 92114.
AJT - 1135

స్థలం అమ్మకము

Tirupati Near Vadamalapet Toll Gate off NH 205, 2.5 Acrs high rise land, Suitable for School, College any Commercial activites : Contact : 9445253860.
AJG-210708

PLOT FOR SLAE

తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్ దగ్గర, సాయివిష్ణు-2, వెంకటరెడ్డి కాలనీలో 33x55=50 అంగలు, 40 అడుగుల రోడ్డు, పడమర ముఖం, తుడా అప్రూవల్ కలిగిన ఖాళీ స్థలం అమ్మబడును. సంప్ర: 99083 24579
AJT - 1142

REAL ESTATES

స్మార్ట్ సిటీ తిరుపతి ప్రతి ఏరియాలో ఓపెన్ ప్లాట్స్ పేరూరు- తుమ్మలగుంట బైపాస్ కమర్షియల్ ప్లాట్స్, ఇల్లులు, విల్లాస్, అపార్ట్‌మెంట్స్, ల్యాండ్స్ తీసి ఇవ్వబడును మరియు అమ్మించబడును. సంప్ర 79974 61827
AJT -1144

ఎర్త్ అండ్ మూవర్స్

పాత భవనాలను, బిల్డింగ్‌లను కొట్టి సైట్ క్లియర్ చేసి సెల్లార్ గుంతలు, పిల్లర్ గుంతలు ఎత్తి ఇవ్వబడును. మరియు సిమెంట్ రోడ్డు బ్రేకింగ్ చేయబడును. సంప్ర. : 86109 26629, 91216 62024
AJT - 200795

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టు మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: 7382114647.
AJA- 227139

ప్లాటు కొనబడును

నెల్లూరులోని ముత్తుకూరు రోడ్డు, కనుపర్తిపాడు, కాకుటూరు, బుజబుజ నెల్లూరు, పొదలకూరు రోడ్డు ఏరియాలోని ప్లాటు కొనబడును. సం.ప్ర. 93464 48054, 79812 46665
AJR-205744

అద్దెకు ఇల్లు కావలెను

తిరుపతి నగరంలో (Air ByPass Road) పరిసర ప్రాంతాల్లో అన్ని వసతులతో గల అపార్ట్‌మెంట్ నందు 2BHK Flat Rent కు కావలెను. With Car Parking. Contact Ph.No. 76748 21457
AJT - 200866

వధువు కావలెను

తిరుపతి, వయసు 42, ప్రైవేటు ఉద్యోగం, రెండు సొంత ఇండ్లు ఉన్నవి. మొదటి పెళ్లి, కుల పట్టింపు లేదు. మొదటి, రెండో పెళ్లి వధువు పిల్లలు లేని వధువు పర్వాలేదు. వరుడికి వధువు కావలెను. సంప్ర 88863 35559
AJT - 200798

NEUROLOGIST

డా.కె.నిరంజన్ బాబు, M.D (Med), D.M (Neuro) పక్షవాతం (Stroke), I.C.U (24hrs), ఫిట్స్ (మూర్ఛ) తలనొప్పి, మైగ్రేన్ తలతిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాలు నొప్పులు, సంప్ర. సాయి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, కొర్లగుంట, తిరుపతి సెల్ : 94944 03825.
AJT - 200853

తోట అమ్మకమునకు కలదు

తిరుపతి జిల్లా ఓజిల్ మండలం అర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్లతోట అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 94401 83778
AJN-228328

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి